
# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 28 మే, 2025 | సంపుటి : 04 / సంచిక : 116/ పేజీలు : 8 / వెల : రూ.5/-

ఆపరేషన్ సిందూర్‌లో బీఎస్‌ఎఫ్ పాత్ర ఎంత..



### భారత స్టాండర్డ్‌లు ప్రపంచ ప్రామాణికంగా...
# మారుతున్నాయి

- ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యం
- భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయి
- అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారు..
- హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమమైన అభివృద్ధి జరుగుతోంది
- దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉంది
- ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

**దిల్లీ:** భారత స్టాండర్డ్‌లు ఇప్పుడు ప్రపంచ ప్రామాణికంగా మారుతున్నాయని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. 2014-15లో భారత్‌లో కేవలం 2,000 స్టాండర్డ్స్ మాత్రమే ఉన్నాయని.. 2025 నాటికి ఆ సంఖ్య 23,000లకు చేరిందన్నారు. ప్రమాణీకరణ సంఖ్యను 55వేలకు పెంచడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమన్నారు. భారత్ తయారు చేసిన స్టాండర్డ్స్ 95 శాతం హార్మొనైజ్డ్‌గా గుర్తింపు పొందాయని, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సమన్వయం చేశారని వివరించారు. హాల్ మార్కింగ్ విషయంలో గణనీయమమైన అభివృద్ధి జరుగుతోందన్నారు. ఇప్పటి వరకు దేశ వ్యాప్తంగా 371 జిల్లాల్లో బంగారం హాల్ మార్కింగ్ అమలులో ఉందన్నారు. దేశ వ్యాప్తంగా విస్తరణలో భాగంగా ప్రతి జిల్లాలో హాల్ మార్కింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. త్వరలో బులియన్ హాల్ మార్కింగ్ ప్రారంభిస్తామని, వెండి ఆభరణాలపై హాల్ మార్కింగ్ కోసం విధాన ప్రకటన చేస్తామని కేంద్రమంత్రి తెలిపారని నాదెండ్ల మనోహర్ చెప్పారు. భారత దేశంలో ప్రమాణాల పరిరక్షణ, నాణ్యత నియంత్రణ, వినియోగదారుల న్యాయ హక్కుల పరిరక్షణలో బీఐఎస్ పాత్ర స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు.



### ఆగస్టు 15 నుంచి మహిళలకు...
## ఉచిత బస్సు ప్రయాణం
**: సీఎం చంద్రబాబు**

కడప శివారు చెర్లోపల్లిలో తెదేపా మహా పండగ మహానాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఏపీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రకటన చేశారు

### అట్టహాసంగా మహానాడు
## ప్రారంభం..

- ప్రాంగణంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న చంద్రబాబు
- కడపలో తెదేపా మహానాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది
- ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరణ

కడపలో తెదేపా మహానాడు అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. పార్టీ అధినేత చంద్రబాబు మహానాడు ప్రాంగణంలోని చిత్తూరు పార్లమెంట్ ప్రతినిధుల నమోదు కేంద్రంలో పేరును రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఫొటో ప్రదర్శనను తిలకించారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు. ముఖ్య నాయకులను వేదికపైకి ఆహ్వానించి చంద్రబాబు పార్టీ జెండాను ఆవిష్కరించారు. వేదికపై మా తెలుగుతల్లికి గీతాలాపన

..2వ పేజీలో

### జెండా మోస్తున్న కార్యకర్తలే...
# పార్టీకి బలం..!!
## పార్టీ పనై పోయిందన్న వారి పనే అయిపోయింది

- తొలిసారి దేవుని గడప కడపలో మహానాడు నిర్వహిస్తున్నాం
- మహానాడు చరిత్ర సృష్టించబోతోంది
- ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకుగానూ
- 7 చోట్ల తెలుగుదేశం పార్టీ గెలిచింది
- ఈసారి మరింత కష్టపడి మొత్తం 10 స్థానాలు గెలవాలి
- కార్యకర్తల పోరాటం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చింది
- ఎత్తిన జెండా దించకుండా కార్యకర్తలు పోరాటం చేశారు
- గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కారు
- ఇక ప్రశ్నించిన కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారు..
- పసుపు సింహం చంద్రన్నను దారుణంగా చంపారు
- ఎంతో మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారు
- కార్యకర్తల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుంది
- పార్టీ కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వం
- టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబునాయుడు

..2వ పేజీలో




**కడప :** తొలిసారి దేవుని గడప కడపలో మహానాడు నిర్వహిస్తున్నామని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. ఈ సారి మహానాడు చరిత్ర సృష్టించబోతోందని ఆయన స్పష్టం చేశారు. కడప మహానగరం వేదికగా మంగళవారం మహానాడు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఈ సభలో పార్టీ అధ్యక్షుడు, సీఎం నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి కడప జిల్లాలో మొత్తం 10 అసెంబ్లీ స్థానాలకుగానూ 7 చోట్ల తెలుగుదేశం పార్టీ గెలిచిందన్నారు. ఈసారి మరింత కష్టపడి మొత్తం 10 స్థానాలు గెలవాలని ఈ సందర్భంగా పార్టీ కేడర్‌కు ఆయన సూచించారు. కార్యకర్తల పోరాటం వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. ఎత్తిన జెండా దించకుండా కార్యకర్తలు పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నించే గొంతులను నొక్కారని పేర్కొన్నారు. అంతేకాదు.. అక్రమ కేసులు పెట్టి హింసించారన్నారు. ఇక ప్రశ్నించిన కార్యకర్తలను పొట్టన బెట్టుకున్నారని

### థియేటర్ల బంద్ ఎవరి పని..
# విచారణ చేయాల్సిందే..!!
## సినిమా హాళ్ల బంద్ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్

- సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలి
- ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకులు ఎవరు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దు
- థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు తీసుకోవాలి
- సినిమా టికెట్ ధరల పెంపుకు ఫిలిం ఛాంబర్ ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించాలి
- రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుంది
- సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలి
- సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి
- సినిమా హాల్లో ధరల నియంత్రణ కూడా చేపట్టాలి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

2లో



**అమరావతి :** సినిమా హాళ్ల బంద్ ప్రకటనలపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు మంత్రి కందుల దుర్గేష్ వివరాలు అందజేశారు. ఈ క్రమంలో సినిమా థియేటర్‌లు, సినీ పరిశ్రమలో సమస్యలపై పవన్ కళ్యాణ్ మీడియా ప్రకటన విడుదల చేశారు. సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. థియేటర్లలో ఆహార పానీయాల నాణ్యత, ధరలపై నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. తన సినిమా అయినా సరే టికెట్ ధరల పెంపు కావాలంటే ఫిలిం ఛాంబర్ ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించాలని స్పష్టం

సినిమా హాళ్ల బంద్ ప్రకటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలని ఆదేశించారు. ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని స్పష్టం చేశారు.

### కార్యకర్తలే పార్టీకి...
# బలం, బలగం

- మారుతున్న ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పార్టీలో కీలకమైన విధానం తీసుకురావాలి
- కాలంతోపాటు ప్రజల అవసరాలు మారుతున్నాయని దానికి అనుగుణంగా మనం నడవాలి
- ఎప్పటికప్పుడు పార్టీలో చర్చ జరగాలని, ప్రజలకు మరింత దగ్గరవ్వాలని, ప్రణాళికలు సిద్ధం చేయాలి
- పార్టీ మరొక్క 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలు
- తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ మూల సిద్ధాంతం...
- ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పది.. తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టీడీపీ : మంత్రి నారా లోకేష్

2లో



మారుతున్న ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పార్టీలో కీలకమైన విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని, కాలంతోపాటు ప్రజల అవసరాలు మారుతున్నాయని దానికి అనుగుణంగా మనం నడవాల్సిన అవసరం ఉందని మంత్రి నారా లోకేష్ అన్నారు. కలిసికట్టుగా పార్టీ అడుగులు వేయాలని, ఎప్పటికప్పుడు పార్టీలో చర్చ జరగాలని, ప్రజలకు మరింత దగ్గరవ్వాలని, ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఆ ప్రణాళికపై మహానాడులో చర్చించాల్సిన

# థియేటర్ల బంద్ ఎవరి పని..
# విచారణ చేయాల్సిందే..!!

**(మొదటిపేజి తరువాయి)** చేశారు. రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని తెలిపారు. సినిమా హాళ్ల బంద్ వెనుక ఉన్న శక్తులేమిటో విచారించాలని ఆదేశించారు. ఈ అవాంఛనీయ పరిస్థితికి కారకుల్లో జనసేన తరఫువాళ్ళు ఉన్నా చర్యలకు వెనుకాడవద్దని అన్నారు. రాష్ట్రంలో సినిమా హాళ్ల నిర్వహణను పకడ్బందీగా చేపట్టడం ద్వారా ప్రేక్షకులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. ఆ దిశగా సంబంధిత ప్రభుత్వ శాఖలు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని సూచించారు. కొత్త చిత్రాలు విడుదల సందర్భంలో టికెట్ ధరల పెంపు నిమిత్తం నిర్మాతలు, వారికి



సంబంధించిన వారు వ్యక్తిగత హోదాలో కాకుండా తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వాన్ని సంప్రదించే విధానాన్ని అమలు చేయాలని అన్నారు. త్వరలో విడుదలయ్యే హరిహర వీరమల్లు సినిమాకు కూడా టికెట్ ధరల పెంపు కోసం నిర్మాత వ్యక్తిగతంగా కాకుండా చలనచిత్ర వాణిజ్య మండలి ద్వారానే ప్రభుత్వానికి అర్జీ ఇచ్చి, సంప్రదింపులు చేయాలని వెల్లడించారు. ఇందులో తనమన బేధాలు పాటించవద్దని తెలిపారు. ప్రేక్షకులు సినిమా హాల్ వరకూ రావాలంటే.. టికెట్ ధర కంటే సినిమా హాల్లో పాప్ కార్న్ లాంటి తినుబండారాలు, శీతల పానీయాలు, చివరకు మంచి నీళ్ల సీసాల ధరలు భారీగా ఉన్నాయన్నారు. వాటి ధరలు ఎంత ఉంటున్నాయి, ఎంతకు విక్రయిస్తున్నారు, అసలు వాటిలో ఉండే నాణ్యత ప్రమాణాలు ఏమిటి అనేది కూడా సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వెల్లడించారు. ధరల నియంత్రణ కూడా చేపట్టాలని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మల్టీప్లెక్సులు, సింగిల్ స్క్రీన్స్‌లో ఆహార పదార్థాలు, శీతల పానీయాల వ్యాపారంలోనూ గుత్తాధిపత్యం సాగుతోందనే విషయం కూడా ప్రభుత్వ దృష్టికి వచ్చినందున దీనిపై విచారణ చేపట్టాలని సినిమాటోగ్రఫీ శాఖ మంత్రికిసూచించామన్నారు. ప్రేక్షకులు కుటుంబ సమేతంగా సినిమా హాలుకు రావాలంటే తినుబండారాలు, పానీయాల ధరలు చూసి వెనుకంజ వేసే పరిస్థితి రాకూడదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## జెండా మోస్తున్న కార్యకర్తలే పార్టీకి బలం..!!

**(మొదటిపేజి తరువాయి)** ఆయన తెలిపారు. పసుపు సింహం చంద్రన్నను దారుణంగా చంపారన్నారు. అలాగే ఎంతో మంది కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని వివరించారు. కార్యకర్తల పోరాట స్ఫూర్తి చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. పార్టీ కార్యకర్తల త్యాగాలను వృథా కానివ్వమని ఈ సందర్భంగా ఆయన కేడర్‌కు భరోసా ఇచ్చారు.

## కార్యకర్తలే పార్టీకి బలం, బలగం

**(మొదటిపేజి తరువాయి)** బాధ్యత మనందరిపై ఉందని మంత్రి నారా లోకేష్ మహానాడు వేదికగా పిలుపిచ్చారు. పార్టీ మరొక్క 40 ఏళ్లపాటు నడిపించడానికి అవసరమైన కీలక నిర్ణయాలు ఈ మహానాడు వేదికగా చర్చించాలని, తెలుగువారి ఆత్మగౌరవం పార్టీ మూల సిద్ధాంతమని మంత్రి లోకేష్ అన్నారు. మారుతున్న ప్రజల అవసరాలకు తగ్గట్టుగా పార్టీలో కీలకమైన విధానం తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ అన్నారు. కాలంతోపాటు ప్రజల అవసరాలు మారుతున్నాయని దానికి అనుగుణంగా మనం నడవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలే పార్టీకి బలం, బలగం అని అన్నారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టిన ముహూర్త బలం గొప్పదని, తెలుగు జాతి కోసం పుట్టిన ఏకైక పార్టీ టీడీపీ అని, తెలుగువారి ఆత్మగౌరవమే పార్టీ మూల సిద్ధాంతమని మంత్రి లోకేష్ వ్యాఖ్యానించారు.

## అట్టహాసంగా మహానాడు ప్రారంభం..

**(మొదటిపేజి తరువాయి)** చేశారు. మృతి చెందిన పార్టీ కార్యకర్తలకు, నేతలకు మహానాడు వేదికగా నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో 1,033 మంది



చనిపోయినట్లు సోమిశెట్టి వెంకటేశ్వర్లు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి మహానాడులో సంతాపం తెలిపారు. 2024 ఎన్నికల్లో పార్టీ ఘన విజయం తర్వాత జరుగుతున్న తొలి మహానాడును మూడు రోజులపాటు నభూతో.. అన్న రీతిలో నిర్వహిం చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో పాలుపంచుకునేందుకు రాష్ట్రం నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈరోజు మహానాడులో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ప్రసంగం ఉండనుంది. తెదేపా మౌలిక సిద్ధాం తాలు, ఆరు సూత్రాల ఆవిష్కరణ, నియమావళి సవరణలపై చర్చ నిర్వహించనున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నికకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.



## ఏసీబీ అంటూ ఫోన్లు వచ్చినా
# భయపడకండి..

**తెలంగాణలోని ఏసీబీ అధికారుల పేరుతో మోసాలు జరుగుతున్నాయని, నకిలీ అధికారులు ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నారని ఏసీబీ హెచ్చరించింది. కేసుల నమోదును నివారించడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. ఏసీబీ అధికారులు ఎప్పుడూ డబ్బులు అడగరని స్పష్టం చేస్తూ, నకిలీ కాల్స్ వస్తే 1064కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చు.**




తెలంగాణలో నకిలీ ఏసీబీ అధికారులు ఉన్నారని, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఏసీబీ అధికారులమంటూ వసూళ్లు చెయ్యడం తమ దృష్టికి వచ్చిందని ఏసీబీ అధికారులు వెల్లడించారు. కేసు నమోదు చెయ్యకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని వసూళ్లకు పాల్పడుతున్నారని అన్నారు. ఏసీబీ అధికారులు డబ్బులు డిమాండ్ చేయరని ఏసీబీ డైరెక్టర్ తెలిపారు. అలా ఎవరైనా తాము ఏసీబీ అధికారులమని, తమకు డబ్బులు ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడితే ప్రభుత్వ ఉద్యోగులు ఎవరూ కూడా భయపడాల్సిన అవసరం లేదని, వారిని నమ్మవద్దని ఏసీబీ అధికారులు వెల్లడించారు. తాజాగా ఓ నకిలీ ఏసీబీ అధికారిపై ఖమ్మం జిల్లా టేకులపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు విషయమై ఏసీబీ అధికారులు పలు సూచనలు చేశారు. ఏసీబీ అధికారుల పేరుతో ప్రభుత్వ ఉద్యోగి, సామాన్య ప్రజలకు ఏవైనా నకిలీ కాల్స్ వస్తే, వారు వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లకు కూడా సమాచారం అందించవచ్చని వెల్లడించారు. ఏసీబీ తెలంగాణను సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా కూడా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. వాట్సాప్ నంబర్ 94404 46106, ఫేస్‌బుక్ ఐడీ %ఉవశ్రీఖఅస్త్రుఉఖ ూాజదీ%, ట్విట్టర్ ఐడీ ఏ%ఉవశ్రీఖఅస్త్రుఖఉఖూాజదీ% ద్వారా ఫిర్యాదు చేయొచ్చని తెలిపారు. ఇలాంటి ఫిర్యాదులు చేస్తే బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని కూడా ఏసీబీ అధికారులు హామీ ఇచ్చారు. మీకు కూడా ఎవరైనా ఫోన్ చేసి, తాము ఏసీబీ అధికారులం అని, తమ వద్ద మీరు అవినీతి చేసినట్లు ఆరోపణలు వచ్చినట్లైతే వెంటనే అసలైన ఏసీబీ అధికారులను పైన చెప్పిన వివరాల ఆధారంగా సంప్రదించండి. మోసాల నుంచి రక్షణ పొందండి.

## ఆపరేషన్ సిందూర్‌లో బీఎస్ఎఫ్ పాత్ర ఎంత..?



బీఎస్ఎఫ్ (బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్) ఆపరేషన్ సింధూర్‌లో కీలకపాత్ర పోషించింది. సైన్యంతో పాటు బీఎస్ఎఫ్ వీరోచిత పోరాటంతో పాక్ రేంజర్లు కాలికి బుద్ధిచెప్పారు. మొత్తం 70 పాకిస్తాన్ బోర్డర్ ఔట్ పోస్టులతో పాటు, 42 ఫార్వర్డ్ లొకేషన్లను బీఎస్ఎఫ్ ధ్వంసం చేసింది. ఈ దాడుల్లో పాక్ రేంజర్లు గాయపడ్డారు. కొందరు ప్రాణాలు కోల్పోయారు. సుందర్బని సెక్టార్ ఎదురుగా ఉన్న %×ూ×% లాంచ్‌ప్యాడ్‌ని నామరూపాల్లేకుండా చేసింది. బీఎస్ఎఫ్ పోరాటంలో మహిళా జవాన్లు కూడా భాగస్వాములయ్యారు. మే 9, 10 తేదీల్లో పాకిస్తాన్ జమ్మూ సెక్టార్లో కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించటంతో బీఎస్ఎఫ్ దీటైన జవాబిచ్చింది. పాక్‌లో లష్కరేతోయిబాకు చెందిన లూని లాంచ్‌ప్యాడ్‌ని ధ్వంసం చేసి 20 మందికి పైగా ఉగ్రవాదులను అంతమొందించింది. ఆర్ఎస్ పురా సెక్టార్‌కి ఎదురుగా ఉన్న మరో లాంచ్‌ప్యాడ్ మాస్‌పూర్‌ని కూడా బీఎస్ఎఫ్ ధ్వంసంచేసింది. మే 10న %దీూఖీ% పోస్టుపై పాకిస్తాన్ డ్రోన్ దాడిని మన బలగాలు సమర్థంగా తిప్పికొట్టాయి.

# కవిత రాజకీయ అడుగులు అటువైపేనా..?

## జూన్ 2న సంచలన నిర్ణయం!

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సొంత పార్టీ ఏర్పాటుపై ఉత్కంఠ నెలకొంది. తెలంగాణ జాగృతిని పునరుద్ధరించి, 11 ప్రాంతాలకు సమన్వయకర్తలను నియమించారు. బీఆర్ఎస్ నేతలు కవితను బుజ్జగించే ప్రయత్నం విఫలమైంది. బీజేపీ నేత రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కవిత యొక్క రాజకీయ భవిష్యత్తు తెలంగాణ రాజకీయాల్లో కీలకంగా మారుతోంది.**

సొంత పార్టీపై అసంతృప్తితో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత దారెటు అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. పార్టీతో దూరంగా ఉంటున్న కవిత.. సొంత పార్టీ దిశగా అడుగులు వేస్తున్నారనే ఊహాగానాలు తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరందుకుంది. ఇక నిన్న కవితతో బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యుడు దామోదరరావుతో పాటు పార్టీ లీగల్ సెల్ ఇంచార్జ్ గండ్ర మోహనరావు సమావేశమయ్యారు. కవితను బుజ్జగించేందుకు ఆ ఇద్దరు నేతలు ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందని తెలుస్తోంది. మరోవైపు కవిత వ్యవహారంపై బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. తండ్రి, కూతురి మధ్య మధ్యవర్తులెందుకని ప్రశ్నించారు. జూన్ 2న కవిత కొత్త పార్టీ పెడుతున్నారని..



షర్మిల తరహాలో కవిత కూడా పాదయాత్ర చేస్తారని కామెంట్ చేశారు. ఇదిలా ఉంటే తన యాక్షన్ ప్లాన్ అమలు చేసే దిశగా కవిత అడుగులు వేస్తున్నట్టు కనిపిస్తోంది. ఇందులో భాగంగా తెలంగాణ జాగృతికి సంబంధించి 11 ఏరియాలకు కోఆర్డినేటర్లను నియమించారు. సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటు చేశామన్నారు. టీజీబీకేఎస్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేస్తామమని.. కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా కార్యాచరణ ఉంటుందన్నారు. మోదీ కోసమే సీఎం రేవంత్ పనిచేస్తున్నారని విమర్శించారు. ఇటీవలె ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వ్యక్తిగతంగా రాసిన ఒక లేఖ లీక్ అయిన విషయం తెలిసిందే. దానిపై కవిత స్పందిస్తూ.. తన లేక ఎలా లీక్ అయింది అంటూ ప్రశ్నించారు. పార్టీలో కోవర్టులు ఉన్నారని, కేసీఆర్ దేవుడే కానీ, ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయంటూ మండిపడ్డారు. కవిత లేకపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా పరోక్షంగా స్పందించిన విషయం తెలిసిందే. ఎవరైనా లేఖలు రాయొచ్చని, తమది ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ అని.. అయితే సమస్యలుంటే అంతర్గతంగా పరిష్కరించుకుంటామని కూడా ఆయన అన్నారు.

## ఈసారి వానలు...
# కుమ్ముడే కుమ్ముడు..

**16 ఏళ్లలో తొలిసారి, అత్యధిక వర్షపాతం నమోదయ్యే ఛాన్స్: ఐఎండీ**

**జూన్ నెలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ఇది దీర్ఘకాలిక సగటులో 108 శాతం ఉంటుందని భారత వాతావరణ శాఖ (IMD) తెలిపింది. ఇది 16 సంవత్సరాలలో తొలిసారి అని వెల్లడించింది. ఈసారి రుతుపవనాల కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా పరిసర ప్రాంతాలు ఉన్నాయి.**



జూన్ నెలలో భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని భారత వాతావరణ శాఖ (IMD) అంచనా వేసింది. ఇది దీర్ఘకాలిక సగటులో 108 శాతం ఉంటుందని అంచనా వేసింది. 2025లో రుతుపవనాల ప్రారంభాన్ని సూచిస్తుంది. ఇది 16 సంవత్సరాలలో తొలిసారి. జూన్ నెలలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదవుతుందని, ఇది దీర్ఘకాలిక సగటులో 108 శాతానికి చేరుకుంటుందని ఐఎండీ తెలిపింది. 2024 లో భారతదేశంలో 934.8 మి.మీ వర్షపాతం నమోదైంది. ఇది 2023 లో 820 మి.మీ కంటే పెరుగుతుంది. ఇది సగటు కంటే 94.4% ఎక్కువ. మొత్తం వర్షాకాలంలో, దేశం దీర్ఘకాలిక సగటు వర్షపాతం 87 సెం.మీ.లో 106 శాతం ఉండవచ్చని IMD తెలిపింది. ఈ సీజన్‌లో రుతుపవనాల కోర్ జోన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం (దీర్ఘకాలిక సగటులో 106 శాతం కంటే ఎక్కువ) నమోదయ్యే అవకాశం ఉందని భూ శాస్త్రాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఎం. రవిచంద్రన్ అన్నారు. రుతుపవనాల కోర్ జోన్‌లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా పరిసర ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతం నైరుతి రుతుపవనాల సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదు కానుంది. వ్యవసాయం దానిపై ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. వాయువ్య భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదవుతుందని, ఈశాన్యంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. మధ్య, దక్షిణ భారతదేశంలో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. నైరుతి రుతుపవనాలు సాధారణ తేదీ కంటే 16 రోజులు ముందుగానే ముంబైకి చేరుకున్నాయని భారత వాతావరణ శాఖ (%×వీణ%) తెలిపింది. 1950 తర్వాత ఇంత త్వరగా రావడం ఇదే మొదటిసారి. 2009 తర్వాత భారత ప్రధాన భూభాగానికి ఇంత త్వరగా రుతుపవనాలు శనివారం కేరళను తాకాయి. ఆ సంవత్సరం మే 23న అది కేరళ రాష్ట్రానికి చేరుకుంది. నైరుతి రుతుపవనాలు సాధారణంగా జూన్ 1 నాటికి కేరళలోకి ప్రవేశిస్తాయి. జూన్ 11 నాటికి ముంబై చేరుకుంటాయి. జూలై 8 నాటికి దేశం మొత్తాన్ని కవర్ చేస్తాయి. ఇది సెప్టెంబర్ 17 నాటికి వాయువ్య భారతదేశం నుండి తిరోగమనం ప్రారంభించి అక్టోబర్ 15 నాటికి పూర్తిగా తిరిగి వస్తుంది. నైరుతి రుతుపవనాలు భారతదేశానికి చాలా ప్రత్యేకమైనవి కావడానికి మొదటి కారణం ఏమిటంటే, జూన్ నుండి సెప్టెంబర్ వరకు కురిసే ఈ రుతుపవనాల వర్షం దేశంలోని వార్షిక వర్షపాతంలో 70% ఉంటుంది. దీని అర్థం దేశ నీటి అవసరాలు ఎక్కువగా ఈ వర్షం ద్వారానే తీరుతాయి. భారతదేశంలోని వ్యవసాయ భూమిలో 60% నీటిపారుదల కోసం రుతుపవనాలపై ఆధారపడి ఉంది. వరి, మొక్కజొన్న, మినుము, రాగి, అర్హార్ వంటి ఖరీఫ్ పంటలు నైరుతి రుతుపవనాలపై ఆధారపడి ఉంటాయి. రాబోయే కొద్ది రోజుల్లో కేరళ, కర్ణాటక, తీరప్రాంత మహారాష్ట్ర, గోవాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది. అలాగే, కేరళ, ముంబై నగరంతో సహా కొంకణ్, మధ్య మహారాష్ట్రలోని ఘాట్ ప్రాంతాలు, కర్ణాటకలోని తీరప్రాంతం, పర్వత ప్రాంతాలలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఇదిలావుంటే, రుతుపవనాల అకాల రాక కేరళ, మహారాష్ట్రలలో భారీ విధ్వంసానికి కారణమైంది. ముంబైలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల కారణంగా జనజీవనం స్తంభించిపోయింది. ప్రధాన కూడళ్లలో ప్రతిచోటా నీరు నిలిచిపోయింది. రోడ్లు, మురుగు కాలువలు, మురుగు కాలువలు పొంగిపొర్లుతున్నాయి. మెట్రో, రైల్వే స్టేషన్లలోకి భారీగా నీరు ప్రవేశించింది. జనజీవనం అస్తవ్యస్థంగా మారింది.

## గుడ్డు ఆరోగ్యానికి మంచిదే..

**ఈ సమస్యలున్నవారికి మాత్రం విషంతో సమానం.. తస్మాత్ జాగ్రత్త**

**రోజు గుడ్డు తినండి.. ఆరోగ్యంగా ఉండండి ఇది ప్రభుత్వం కూడా ప్రజలకు చెబుతోంది. ప్రోటీన్ అవసరాన్ని తీర్చుకోవడానికి గుడ్లు తీసుకుంటారు. అంతేకాదు గుడ్డులో అనేక పోషకాలు కూడా పుష్కలంగా ఉన్నాయి. కనుక రోజూ ఒకటి లేదా రెండు గుడ్లు తినడం ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది. అయితే గుడ్డు తినడం అందరికీ ఆరోగ్యకరం కాదు..**




గుడ్డు భారతదేశంతో సహా ప్రపంచవ్యాప్తంగా తినే ఒక సాధారణ ఆహారం. దీనిలోని తెలుపు, పసుపు భాగాలు రెండూ అనేక పోషకాలతో నిండి ఉన్నాయి. గుడ్లు ప్రోటీన్‌కు మంచి వనరుగా ఉండటమే కాదు, ఐరెన్, %దీ%12 , ఇతర విటమిన్లు, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం మొదలైన అనేక పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. పెరుగుతున్న పిల్లలు, అధిక శక్తి అవసరమయ్యే వ్యక్తులు, అథ్లెట్లు దీనిని తీసుకుంటారు. ఎందుకంటే గుడ్లు కండరాలను నిర్మించడానికి, మరమ్మత్తు చేయడానికి, కంటి చూపు, రోగనిరోధక శక్తిని నిర్వహించడానికి, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి ఈ పోషకాలు ముఖ్యమైనవి. ఒక వయోజనుడు సమతుల్య ఆహారంలో ఒకటి నుంచి రెండు గుడ్లను చేర్చుకోవచ్చు. అయితే కొంత మంది కొన్ని పరిస్థితులలో.. గుడ్లు తినడం ఆరోగ్యానికి హానికరం. ఉడికించి తినడంనుంచి స్పైసీ ఆమ్లెట్, సగం ఉడికించిన గుడ్లు మొదలైన అనేక రకాలుగా గుడ్డుతో వంటకాలు తయారు చేస్తారు. అందుకే చాలా మంది గుడ్లు తినడానికి ఇష్టపడతారు. కొంతమంది కండరాల బలం కోసం గుడ్లు తింటారు. గుడ్లు పెద్ద ఖరీదైనవి కావు. మంచి పోషకాలను కూడా అందిస్తాయి. ఈ రోజు ఎటువంటి వ్యక్తులు గుడ్లు తినకూడదో తెలుసుకుందాం.. కిడ్నీ సమస్యలు ఉంటే తినవద్దు మూత్రపిండాలకు సంబంధించిన ఏదైనా సమస్య ఉంటే గుడ్లు తినకూడదు లేదా వైద్యుడిని సంప్రదించిన తర్వాత మాత్రమే గుడ్లను తినే ఆహారంలో వాటి పరిమాణాన్ని నిర్ణయించుకోవాలి. లేకుంటే అది మీకు హాని కలిగించవచ్చు. ఎందుకంటే ఇందులో ప్రోటీన్ అధికంగా ఉంటుంది. దీని కారణంగా మూత్రపిండాలపై ఎక్కువ ఒత్తిడి ఉంటుంది.

### వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్‌పై

# ఖరీఫ్ క్యాంపెయిన్

**జగ్గయ్యపేట మే27 సూర్య న్యూస్ :** దేశ రైతాంగానికి సాగు సాంకేతిక పరిజ్ఞానం, రైతులకు అవసరమైన సమాచారాన్ని శాస్త్రవేత్తల ద్వారా తెలియజేసి వారి చైతన్యవంతం



చేయాలనే సంకల్పంతో విక్షిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని కేంద్రప్రభుత్వం ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రీ- ఖరీఫ్ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ఆయ రాష్ట్రాలలోని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని నిర్దేశించారు. దీనికోసం గరికపాడు, కృషి విజ్ఞాన కేంద్రం, ఆచార్య ఎన్జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు -ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ రీసెర్చ్ శాస్త్రవేత్తలతో సంయుక్తంగా ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయఅధికారులు సమన్వయంతో జిల్లాలో నిర్దేశించబడిన గ్రామాలలో ఈనెల 29వ తేది నుండి జూన్ 12వ తేది వరకు పర్యటించి రైతులను భూమి-భూసార పరీక్ష, నీరు-నీటి పరీక్షల ప్రాముఖ్యత, సాగు మెళకువలు, పంటల ఎంపిక, అధికదిగుబడినిచ్చే రకాలు, యాంత్రీకరణ సౌలభ్యం, పంటలు యాజమాన్యం, సస్య రక్షణ, పోషక యజమాన్యం, పాడి పశువుల యాజమాన్యం- మెళకువలు, కేంద్ర, రాష్ట్ర పథకాలు లాంటి అంశాలను గ్రామ స్థాయిలో రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞాన్ని తెలియజేసి వారి ఖరీఫ్ సాగుకు సన్నద్ధంగా తయారు వటానికి రైతులకు అవగాహన కల్పించబోతున్నారని గరికపాడు డా కెఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ కె.అచ్యుత రాజు తెలియజేశారు. జిల్లాలోని రైతులు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ లో పాల్గొనాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

### పట్టపగలే నంద్యాల ప్రజలను...

# మోసం చేస్తున్న గ్యాస్ ఏజెన్సీ..!

**సామాన్యుడికి చుక్కలు చూపిస్తున్న నంద్యాల ఏజెన్సీలు..!**

**నంద్యాల మే 27 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఎక్కడ అవినీతికి తావు లేకుండా ప్రజలకు ఉచిత సిలిండర్లు పంపిణీ చేయాలని ఆదేశిస్తే



అందులో కూడా గ్యాస్ ఏజెన్సీ వారు మోసం చేస్తూ హోటల్ వారికి వత్తాసు పలకడం వలుఅనుమానాలు తావిస్తోం దని నంద్యాల పట్టణ ప్రజల అరోపిస్తున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల పట్టణంలో సామాన్యుడు గ్యాస్ బుక్ చేసిన వెంటనే ఐదు రోజుల నుండి ఆరు రోజులు పడుతుందని గ్యాస్ ఏజెన్సీ ఆటో వారు చెబుతారు. ఏమి బుక్ చేయకుండా హోటల్ యాజమాన్యం వారు నిబంధనలకు వింతంగా పెద్ద సిలిండర్కు బదులు చిన్నదిలిండర్ హెటల్ వారు ఇదేచ్ఛంగా వాడుతున్న హోటల్ యాజమాన్యం వారికి మాత్రం ఫోను కొడితే చాలు హోటల్ ముందరే సిలిండర్ వాలిపోతుంది ఎందుకంటే 250 రూపాయలు సిలిండర్ పై అధిక ధరతీసుకొని పంపిణీ చేస్తారు ఎవరైనా నకు గ్యాస్ రాలేదని అడిగితే ఆటో డ్రైవర్ మాత్రం మాకేమి తెలియదు మీరు గ్యాస్ ఆఫీసుకు వెళ్లి అడగండి ఎవరు మమ్మల్ని అడగడానికి అని ఇంటి దగ్గర ఉండే మహిళలపై వీధి రౌడీల్ల ప్రవర్తిస్తున్నారు మహిళలు ఆరోపిస్తున్నట్లు సమాచారం దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం 921 గ్యాస్ సరఫరా చెయ్యాలి ఆలో చార్జీలు 20 కిలోమీటర్ లోపల ఉచితంగా సరఫరా చేయాలని ఆదేశిస్తే వారి ఆదేశాలకు తుంగలో తుక్కేసి నిబంధనలకు విరుద్ధంగా ఏకంగా సిలిండర్ 50 నుంచి 100 రూపాయలు లగేజ్ తీసుకుంటున్న మీరు ఎందుకు ఇంతడబ్బులు తీసుకొని ప్రజలకు ఇబ్బందులకు ఏం చేస్తున్నారని మహిళలు అడిగితే మీ ఇష్టం ఉంటే తీసుకోండి లేకపోతే లేదు యదేచ్ఛంగా చెప్పడం గమనారహం. ఇంత జరుగుతున్న గ్యాస్ ఏజెన్సీల లకు ప్రభుత్వ అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడమే గాక ఆటో డ్రైవర్ తో కలిసి కమిషన్లకు కక్కుర్తి పడుతున్నారని పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా నంద్యాల జిల్లాలో ఉన్న గ్యాస్ ఏజెన్సీలపై సంబంధించి అధికారులు తనిఖీ చేసి అధిక బాడుగలు తీసుకుంటున్న గ్యాస్ ఏజెన్సీ లపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

### యోగా వల్ల మానసిక...

# ప్రశాంతత కలుగుతుంది

**మున్సిపల్ కమిషనర్ రాముడు**

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ రాముడు




యోగా గురువు వెంకట రామిరెడ్డి తో కలిసి స్థానిక వై.యస్.ఆర్. మెమోరియల్ పార్క్ నందు వార్డు సచివాలయ సిబ్బంది కి మరియు పురపాలక నీటి సరఫరా సిబ్బందికి యోగా గురించి తెలియ చేస్తూ యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల మానసిక ప్రశాంతత తో పాటు శారీరక వ్యాయామం కలుగుతుంది అన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రతి రాష్ట్రం లోనూ నెల రోజుల పాటు యోగా శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా గురించి తెలుసు కోవాలని పేర్కొన్నారు. అనంతరం సిబ్బంది చేత యోగా ఆసనాలు వేయించారు.

### అమావాస్య సందర్భంగా అమ్మవారికి

# ప్రత్యేక పూజలు

**పామిడి మే 27 సూర్యా న్యూస్ :** మండల పరిధిలో గజరాంపల్లి గ్రామంలో వెలిసినటువంటి సుంకులమ్మ దేవి ఆలయంలో అమావాస్య సందర్భంగా నిర్వహించారు



అనంతరం భక్తాదులు ఆలయ ప్రధాన అర్చకుడు సుధాకర్ స్వామి మాట్లాడుతూ భక్తాదులు వందలాదిమంది వచ్చి అమ్మవారి దర్శించుకున్న వారి సహకారంతో జూన్ మూడో తారీకు నుండి ధ్వజస్తంభ ప్రతిష్ట ఉన్నందున భక్తాదులందరూ వచ్చి ప్రతిష్ట లో పాల్గొనాలి ఎందుకంటే ఎక్కడి నుంచో కర్ణాటక ఆంధ్ర తెలంగాణ నుంచి ఎంతోమంది భక్తాదులు ఇచ్చిన దాతల సహకారంతోనే ఆలయం నిర్మాణం చేపట్టాలని గనుక ప్రతి ఒక్కరూ హాజరు కావాలి ఎందుకంటే మహిమగల తల్లి కొలిచిన వారికి కొంగు బంగారంలా పిలవబడుతున్న సుంకలం మన దర్శించుకున్న వారికి వారి కుటుంబాలు సుఖసంతోషాంగా ఉంటాయని భక్తుల విశ్వాస నమ్మకమని తెలియజేశారు.


# పుడమి చిత్రంతో మొరంపల్లి బంజర టు చైనా

**దాదాపు 120 కంట్రీస్ 55 భాషల్లో 4వేలకు పైచిలుకు ఫిల్మ్స్ ....రికార్డ్ సృష్టిస్తోన్న యువ దర్శకుడు..సాయి కళ్యాణ్ నంద్యాల**

**బూర్గంపాడు మే 27 సూర్య న్యూస్ :** టాలెంట్ ఎవడు సొత్తు కాదు..అని నిరూపించుకున్నాడు యువ దర్శకుడు సాయి కళ్యాణ్ నంద్యాల.. ఆయన విజన్, క్రియేటి విటీతో ఏజెన్సీ జిల్లాలోని ఓ కుగ్రామంగా పిలిచే మొరంపల్లి బంజర నుం చి చైనా వరకు తన దర్శకత్వ నైపుణ్యతను అంతర్జాతీయంగా చాటుకున్నారు. ఒక్కసారి వివరాల్లోకి వెళితే.... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మొరంపల్లి









గ్రామానికి చెందిన నంద్యాల ఏడుకొండలు ప్రథమ కుమారుడు సాయి కళ్యాణ్ నంద్యాల ఒక యువ దర్శకుడు సమాజం, పర్యావరణ అంశాలపై కట్టుబాటు కలిగిన కథనాలతో, స్వతంత్ర చలన చిత్ర ప్రపంచంలో తనదైన గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఆయన రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రం పుడమీ ప్రపంచ వ్యాప్తంగా అనేక అంతర్జాతీయ పురస్కారాలను సొంతం చేసుకుంది. పుడమీ చిత్రం పర్యావరణ, సమాజ సమస్యలపై ఒక శక్తివంతమైన సందేశమిస్తుంది. ఈ చిత్రం గౌరవాలకు, ఎంపికలకు అర్హత పొందిన ముఖ్యమైన చలన చిత్ర ఉత్సవాలు లభించాయి. అందులో స్మాల్ రిగ్ అవార్డ్స్ (చైనా), గిఫ్ అవార్డ్స్ (గోవా 2024), ఇంటర్నేషనల్ ఇకలాజికల్ టీవీ ఫెస్టివల్ "టు సర్వ్ అండ్ ప్రిజర్వ్" (రష్యా), దాదా సాహెబ్ ఫాల్కే ఫిల్మ్ అవార్డ్స్ (ఎంపిక), వీడియో టేప్ ఫిల్మ్ ఫెస్టివల్, కాలర్ ఫిల్మ్ ఫెస్టివల్ (అమెరికా), డివైన్ ఫిల్మ్ ఫెస్టివల్ విన్నర్ (2024), బ్రిలియన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ (2024), ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ ( 2025 విన్నర్), రూబీ యాంగ్ (రూబీ యాంగ్), ఆస్కార్ విజేత డాక్యుమెంటరీ దర్శకురాలు (షెంజెన్ సిటీ చైనా), దాదాపు 120 కంట్రీస్ 55 లాంగ్వేజ్ నుంచి నాలుగు వేలకు పైచిలుకు ఫిల్మ్స్ ను స్మాల్ రిగ్ అవార్డ్ లకు పంపిస్తే ఇండియా నుంచి పుడమి చిత్రాన్ని ఎంపిక చేయడం విశేషం.

**మరి కొన్ని నేషనల్ అవార్డులు నామినేట్:-** స్వతంత్రంగా ఈ చిత్రాన్ని నిర్మించడం అనేక సవాళ్లతో కూడి ఉన్నా, తన కృషి, నిబద్ధత, దృఢ సంకల్పంతో సాయి కళ్యాణ్ నంద్యాల ఈ విజయాలను సాధించారు. పుడమి చిత్రాన్ని నిర్మించటానికి ముందుకు వచ్చిన ఆర్వీ సినిమాస్ ( యూఎస్ఏ) ఆర్వీ రెడ్డి, శ్రీనివాస్ రామిరెడ్డిలు ఈ కథ చెప్పగానే వెంటనే ఒప్పుకొని చిత్రంగా నిర్మించడం జరిగింది.

**సాయి విజన్, క్రియేటివిటీ అభినందనీయం:-** సాయి కళ్యాణ్ నంద్యాల వంటి యువ దర్శకులు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తున్నారు. ఆయన సినిమాలు కేవలం వినోదం కలిగించడమే కాదు, మానవ సంబంధాలు, పర్యావరణ అంశాలపై మనల్ని ఆలోచింపజేస్తాయి. అంతర్జాతీయ సినిమాల్లో ఆయనకు మంచి భవిష్యత్తు ఉంది. అందరి ప్రేమానురాగాలు, ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ సాయి కళ్యాణ్ నంద్యాలపై ఉండాలని, సమాజానికి మంచి పేరు తెచ్చే సినిమాలు తీయాలని కోరుకుంటున్నారు.

### యోగ- ఆటలపై ఆసక్తి...

# ఎంతైనా అవసరం

**గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి**

**ధర్మవరం మే 27 సూర్య న్యూస్ :** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో ఉచిత శిక్షణా కార్యక్రమంలో యోగ, ఆటలపై




ఎంతైనా ఆసక్తి అవసరము అని గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి తెలియజేశారు. ఈ సందర్భంగా అంజలి సౌభాగ్యవతి మాట్లాడుతూ చదువుతోపాటు యోగ, ఆటల విషయంలో మంచి మెలకువలను తెలుసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా తదుపరి ప్రభుత్వ ఆదేశాల మేరకు యోగా ఆసనాలు నెల రోజులు శిక్షణ పొందడం మంచి అవకాశం ఉంది తెలిపారు. యోగా వల్ల చక్కటి ఆరోగ్యము, శరీర దృఢత్వం కలుగుతుందని తెలిపారు. తదుపరి కుర్చీలాటకు ఎంతో స్పందన రావడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరం జూన్ 6వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గ్రంథాలయాలలో చదువు, పోటీ పరీక్షలు, వివిధ విభాగాలకు చెందిన అంశాలకు గల పుస్తకాలు కూడా ఉచితంగా లభిస్తాయి అంతేకాకుండా మా గ్రంథాలయంలో ఉచిత సభ్యత్వములు కూడా నిర్వహిస్తున్నామని కేవలం ఆధార్ కార్డు జిరాక్స్ ఇచ్చినచో, రుసుమును దాతల ద్వారా సేకరించడం జరుగుతుందని ఇటువంటి అవకాశాన్ని కూడా పాఠకులు, నిరుద్యోగులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో 11 మంది విద్యార్థులు పాల్గొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రమణ నాయక్, సత్యనారాయణ, శివమ్మ, గంగాధర్, పాఠకులు పాల్గొన్నారు.

# ఘనంగా యోగా మాసదినోత్సవం



**హిందూపురం మే 27సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లోని 23వ వార్డ్ ఉర్దూ పాఠశాల లొఆర్ట్ అఫ్ లివింగ్ యువచార్య గోవిందరెడ్డి, సంధ్యా ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా యోగా మాస దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా యువచార్య గోవిందరెడ్డి మాట్లాడుచు యోగా అలవర్చుకోవడం వల్ల సపూర్ణ ఆరోగ్యం తో పాటు పూర్ణ అవుష సిద్దిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ టీచర్ శ్రీనివాసరెడ్డి దాదాపు 20మంది యోగా సాధకులు తదితరులు పాల్గొన్నారు.

### విత్తనాల కోసం తప్పనిసరిగా....

# రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు**

**దేవనకొండ మే 27సూర్య న్యూస్ :** మండల వ్యాప్తంగా రైతులు తప్పనిసరిగా విత్తనాల కొరకు రైతు సేవ కేంద్రం నందు మీయొక్క ఆధార్ కార్డు, పాస్ బుక్ జిరాక్స్ తీసుకెళ్లి తప్పనిసరిగా



రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. అనం తరం వారు మాట్లాడుతూ వేరుశనగ విత్తనాలు మరి యు కందులు మొదలగు విత్తనాల పంపిణీ మండ లానికి వేరుశెనగ 1675 క్వింటాలు విత్తనాలను మండలానికి కేటాయించడం జరిగినది. అలాగే కందులు 24 క్వింటాలు ఇవ్వడం జరిగినది.

**వాటి వివరాలు:-** 1.వేరుశనగ ఒక ఒక క్వింటాం పూర్తి ధర:9300/- 2.సబ్సిడీ ధర: 3720/- 3. రైతు కట్టవలసిందే ధర: 5580/- ఈ విధంగా కేటాయించిన విత్తనాలు అలాగే ఈ నెల చివర నుండి విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుంది. కావున రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి తెలియజేశారు.

### కడప మహానాడులో...

# ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**పసుపు మయంగా మహానాడు ప్రాంగణం**

**ఆలూరు (రూరల్) మే 27 సూర్య న్యూస్:** కడప గడపలో జరుగుతున్న టిడిపి పార్టీ మహానాడు కార్యక్రమంలో మొదటి రోజే ఆలూరు టిడిపి ఇన్చార్జి వీరభద్ర గౌడ్ పాల్గొని







పలువురు నాయకులను కలిశారు. కడపలో జరిగే మహానాడు కార్యక్ర మంలో అంతా పసుపు మయంగా మారి ఎక్కడ చూసినా తెలు గుదేశం జెండా లతో పార్టీ నాయకులతో కార్యకర్తలతో మహానాడు ప్రాంగణం అంగ రంగ వైభవంగా కనిపించిందని ఆయన అన్నారు. అంతేకాకుండా ఈ కార్యక్ర మంలో పలువురు మంత్రులు మరియు నాయకులతో కలిసి ఆలూరు అభివృద్ధి కోసం తాము చేయవలసిన పనులను గూర్చి వారికి వివరించి ఆలూరు అభివృద్ధికి పాటుపడాలని కోరినట్లు తెలిపారు. ఆలూరు నియోజకవర్గ రైతాంగం ఎదురుచూస్తున్న వేదవతి నగర డోనా రిజర్వాయర్ల నిర్మాణాలను చేపట్టి అన్నదాతలకు ఆదర్శంగా నిలవాలని కోరారు. అలాగే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గూర్చి ఆయా శాఖల మంత్రులు,నాయకులతో చర్చించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు నియోజకవర్గం నుండి ఎన్నో వేల మంది తరలివచ్చారని వారందరికీ ఈ మహానాడు మూడు రోజుల కార్యక్రమం మునుముందు పార్టీ అభివృద్ధికి ఏ విధంగా పనిచేయాలో సూచనలు ఇస్తుందని వారు పేర్కొన్నారు.

# గ్రామాల్లో అధ్వానంగా పారిశుద్ధ్యం

**పరిశుధ్యా పనులు వెంటనే చేపట్టాలి:సిపిఎం**

**దేవనకొండ మే27సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో చాలా అధ్వానంగా పారిశుధ్యం ఉందని దీనివలన ప్రజల అనేక వ్యాధులకు గురవుతూ తీవ్ర ఇక్కట్ల కు గురవుతున్నారని వెంటనే మండల వ్యాప్తంగా పారిశుధ్య పనులు నిర్వహించాలని సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో కు మంగళవారం నాడు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్ పట్టణ కార్యదర్శిఅశోక్, మండల నాయకులు యూసుఫ్ భాష లు మాట్లాడుతూ వర్షాకాల సీజన్ మొదలు కావడంతో గ్రామాల్లో మురుగు కాలువలు, వీధులు జలమయంగా మారుతున్నాయని సరైనటువంటి పారిశుధ్య పనులు నిర్వహించకపోవడంతో మండల వ్యాప్తంగా అదేవిధంగా పెద్ద గ్రామాలైన దేవనకొండ తెర్నేకల్లు



కోటకొండ కుంకనూరు తదితర గ్రామాల్లో అధ్వానంగా పారిశుధ్య పనులు ఉన్నాయని వెంటనే ఆ పనులు చేపట్టి ప్రజలను వ్యాధుల బారి నుండి కాపాడాలని వారు ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు. మండలంలో ఇప్పటికీ సరైనటువంటి డ్రైనేజీ వ్యవస్థ లేదని డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనబడుతుందని పేర్కొన్నారు. మురుగు కాలువల లో మంచినీటి సరఫరా చేసే పైపులు ఉన్నందున పైపులు లీకై మురుగునీరు తాగునీటి పైపులు గుండా వెళ్తుందని దీనివలన ప్రజలు తీవ్ర అనారోగ్యాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు వెంటనే మండల వ్యాప్తంగా పారిశుద్ధ పనులు డ్రైనేజీ మరమ్మత్తు అదే విధంగా నూతన సిసి రోడ్లు నిర్మాణం చేపట్టి ప్రజల రోగాల బారిన వ్యాధుల బారి నుండి కాపాడాలని వారూ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు నాగేంద్ర, మహేంద్రతదితరులు పాల్గొన్నారు.

### ఎంపీడీవో ఆధ్వర్యంలో
# యోగా సంబరం




**తాళ్లపూడి మే 27 సూర్య న్యూస్ :** యోగా మాసోత్సవం సందర్భంగా ఎంపీడీవో రమణ ఆధ్వర్యం లో యోగాసనాలు వేసిన వివిధ శాఖల సిబ్బంది మరియు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు యోగా గురువు నక్క వేంకటేశ్వర రావు పర్యవేక్షణ లో సూర్యనాడి, చంద్రనాడి, వృక్షాసన మరియు వివిధ భంగిమలతో ఆసనములు వేశారు తహసీల్దార్ భారతి, ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, ఈఓఆర్.డి వీరన్న, డాక్టర్ భవానీ, పోలీసు సిబ్బంది ముద్దయ్య, లలిత సూపరింటెంట్ నిర్మల, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

### దేవరగట్టులో శ్రీ మాల సహిత మల్లేశ్వర స్వామికి
# ప్రత్యేక పూజలు
#### మోకాలి నడకతో మొక్కుబడిని తీర్చుకున్న భక్తుడు

**హొళగుంద మే 27 సూర్య న్యూస్:** మండలంలోని దేవరగట్టు లో వెలసిన శ్రీ మాల మల్లేశ్వర స్వామి కి మంగళవారం అమావాస్య సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రత్యేక అలంకరణగా చేసి పూజలు జరిపారు. ఈ పూజలలో భాగంగా స్వామివారికి కుంకుమార్చన, ఆకు పూజ, బండారార్చన, బిల్వార్చన, తదితర ప్రత్యేక పూజలు జరిపి భక్తులకు నైవేద్యాలను సమర్పించారు. ఈ నేపథ్యం లో గిరిపై ఉన్న స్వామి వారి ఆలయానికి ఓ భక్తుడు మోకాలితో కింద నుండి బయలుదేరి వెళ్ళి గిరిపై కొలువు తీరిన స్వామి వారికి తమ మొక్కుబడులను తీర్చుకున్నాడు.ఆలయ కమిటీ సభ్యులు వచ్చిన భక్తులకు ఆస్పత్రి మఠంలో అన్నదాన ప్రసాదాలను అందజేశారు.అమావాస్య కావడంతో ఆలయానికి ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు తరలివచ్చారు.




### మానవజాతి మనుగడకు....
# శ్రీమద్రామాయణం ఎంతో అవసరం
**: తితిదే డాక్టర్ మల్లు వేంకట రెడ్డి**

**నందికొట్కూరు మే27 సూర్య న్యూస్:** మానవజాతి మనుగడకు శ్రీమద్రామాయణ ఆవస్యకత ఎంతో ఉన్నదని, నాటికీ నేటికీ, యావత్ సమాజాన్ని ప్రభావితం చేసిన, చేస్తూఉన్న గ్రంధరాజం శ్రీమద్రామాయణమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో నందికొట్కూరు మండలం, బ్రాహ్మణకొట్కూరు గ్రామంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. తదనంతరం తెలుగు పండితులు గరుడాద్రి వనజ కుమారి శ్రీమద్రామాయణంలోని వివిధ పాత్రలను గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నిర్వాహకులు డేగ శ్రీనివాసులు, శ్రీ రామకృష్ణ సేవా ఆశ్రమం నిర్వాహకులు యం.తిరుమలయ్య, కృష్ణాచారి, శంకరాచారి, జనార్ధనాచారి, మఠం సేవసేవకులు డి. ఆదినారాయణ, నరేశ్ బాబు, గోవర్ధనమ్మతో పాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.



### మహానాడుకు తరలిన
# తెలుగుదేశం నాయకులు

**చౌడేపల్లి మే 27 సూర్య న్యూస్ :** మండలం లోని తెలుగుదేశం నాయకులు తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా కడప గడ్డపై నిర్వహిస్తున్న మహానాడు మండలం తెలుగు దేశం పార్టీ,నియోజక వర్గ ఇంచార్జీ చల్లా రామచంద్రారెడ్డి,మండలం అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమానికి తరలి వెల్లారు.అనంతరం నాయకులతో మాటా మంతి కలిపారు. కార్యక్రమానికి మండల నాయకులు గిరిరాజు,సుబ్రహ్మణ్యం రాజు, సుబ్రహ్మణ్యం (మణి), భాస్కర్ రెడ్డి,శంకర, రమణ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



# యోగా సాధన ద్వారా ఆరోగ్యం
#### నగర పాలక కమిషనర్ రవీంద్రబాబు

**కర్నూలు మే 27సూర్య న్యూస్: :** యోగా సాధన ద్వారా ఆరోగ్యం లభిస్తుందని కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా కర్నూలు అవుట్ డోర్ స్టేడియం నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించిన మాస్ ర్యాలీ ని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ యోగా ను అందరికీ అందించాలి అనే బృహత్తరమైనటు వంటి ఆశయముతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టింద న్నారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం మన రాష్ట్రంలో గౌరవ ప్రధానమంత్రి గారి సమక్షంలో విశాఖపట్నం సముద్ర తీర ప్రాంతంలో ఐదు లక్షల మందితో ఒకే సమయంలో ఒకే వేదికపై సాధన చేస్తూ ఒక ఈవెంట్ ఏర్పాటు చేస్తున్న శుభ సందర్భంలో దానికి రాష్ట్రంలో ఉన్న ప్రజలందరిని గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కార్పొరేషన్లు అన్ని ప్రాంతాలలో ఉన్నటువంటి రెండు కోట్ల మంది రాష్ట్ర ప్రజల ను భాగస్వామ్యం చేస్తూ ఉన్నది. యోగ కార్యక్రమంలో భాగంగా ఒక నెల రోజులపాటు యోగ పై అవగాహన, అభ్యాస కార్యక్రమాలు చేయడానికి ప్రణాళిక ను కూడా ప్రకటించిందని, మే 21వ తేదీ కర్టన్ రైజర్ తో ఈవెంట్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో పాటు కర్నూలు నగరంలో కూడా మే 21 తారీఖున ప్రజలందరిని భాగస్వామ్యం చేస్తూ ఈ కార్యక్రమాలను ప్రారంభించుకున్నామన్నారు. ఈ నెల రోజులలో ప్రతిరోజు ఏదో ఒక కార్యక్రమం ద్వారా యోగ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈరోజు చిన్నారులను, పెద్దలను,వయోవృద్ధులను, ఉద్యోగులు, వ్యాపారస్తులు, తదితర అన్ని వర్గాల వారిని అందరిని భాగస్వాములు చేస్తూ ఒక మెగా ర్యాలీని కూడా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో యోగా గురువుల చేత మాస్టర్ ట్రైనర్స్ కి ట్రైనింగ్ కూడా ఇవ్వడం జరిగిందని,అన్ని మండలాలకి, మున్సిపల్ కార్పొరేషన్ లకి, మాస్టర్ ట్రైనర్స్ ను పంపించడం జరుగుతుంది, ఈరోజు నుండి ఐదు రోజులపాటు ఈ మాస్టర్ ట్రైనర్స్, ప్రణాళిక బద్ధంగా ఐదు రోజులపాటు ట్రైనర్స్ కు శిక్షణ కూడా ఇస్తున్నారని అన్నారు, ఈ ట్రైనర్స్ కు తర్ఫీదు ఇచ్చి వారి ద్వారా జూన్ రెండో తారీకు నుండి మరో ఐదు రోజులపాటు వారి వారి ప్రాంతాల్లో గ్రామ పంచాయితీలలో, వార్డులలోని, ప్రజలకు శిక్షణ ఇవ్వడానికి అన్ని ఏర్పాట్లు కూడా ప్రభుత్వం చేసిందని అన్నారు. ప్రభుత్వం తలపెట్టినటువంటి మంచి కార్యక్రమం లో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. యోగా అన్నది చాలా ఉపయోగకరమైన కార్యక్రమం అన్నారు. ఇది భారతీయులు కనుగొన్నటువంటి ఒక గొప్ప నైపుణ్యమైనటువంటి విద్య దీన్ని ప్రపంచ ప్రజలందరికీ పరిచయం చేస్తూ 10 సంవత్సరాల ముందుగానే అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రజలందరికీ తెలియజేసేలా చేయడం జరిగింది. దానిలో భాగంగానే అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేదీన ప్రకటించడం జరిగిందన్నారు,2025 వ సంవత్సరం జూన్ 21వ తేదీన నిర్వహిస్తున్న సందర్భంగా ఈ యోగా ను ప్రతి ఒక్కరు నేర్చుకొని అభ్యాసం చేసుకుంటే వారికి ఆరోగ్యం బాగా ఉంటుంది ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలోడీఎస్ఓ రాజా రఘువీర్, సెట్కూర్ సీఈవో డాక్టర్ వేణుగోపాల్, డిఎస్డిఓ భూపతి రావు,డి ఆర్డిఎ...పీడీ రమణారెడ్డి, రాష్ట్ర యోగా సంఘం కార్యదర్శి అవినాష్ శెట్టి, ఫిషరీస్ ఏడి రంగనాథ్ బాబు,ఇతర జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







### ఆర్మీ జవాన్ను సన్మానించిన...
# తాడిపత్రి జర్నలిస్టులు

**తాడిపత్రి మే27సూర్య న్యూస్:** మండల పరిధిలో ని పులిపొద్దుటూరు గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ రమాకాంత్ రెడ్డి ని తాడిపత్రి జర్నలిస్టులు ఘనంగా సన్మానించారు.భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్లో పాల్గొని భరతమాతకు సేవలందించి ఇటీవల స్వగ్రామానికి రావడం జరిగింది. దేశం గర్వపడేలా చేపట్టిన ఆపరేషన్ సింధు లో తాడిపత్రి ప్రాంతవాసి పులి పొద్దుటూరు గ్రామనివాసి అయినా రమాకాంత్ రెడ్డి పాలుపంచుకోవడం ఈ ప్రాంతానికి గర్వకారణంగా భావిస్తూ పలువురు రమాకాంత్ రెడ్డిని అభినందించారు. రమాకాంత్ రెడ్డి గత 24 సంవత్సరాలుగా ఆర్మీ జవానుగా సేవలందిస్తూ ఆర్మీలో కొనసాగు తున్నారు. ఆయన సేవలు గుర్తిస్తూ ఆయనను మంగళవారం పులి ప్రొద్దుటూరులోని ఆయన నివాసంలో తాడిపత్రి జర్నలిస్టులు శాలువాతోసన్మానించి జ్ఞాపిక ను అందజేశారు.ఈ కార్యక్రమంలో విలేకరులు వెంకటరామిరెడ్డి, కన్న, వినోద్, పుల్లయ్య, ఆది,కార్తీక్, నరేంద్ర, పరశురామ్, మధు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.



### పేట ప్రాంతంలో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటు పట్ల
# మున్సిపల్ కౌన్సిల్ హర్షం

**జగ్గయ్యపేట మే27 సూర్య న్యూస్ :** జగ్గయ్యపేట,నందిగామ ప్రాంతాల్లో డిఫెన్స్ క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినందుకు మంగళవారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం హర్షం వ్యక్తం చేసింది.టిడిపి కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి ఈ విషయంపై మాట్లాడుతూ కౌన్సిల్, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని కోరారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ టీడీపీ ,జనసేన సభ్యులు సంపూర్ణ మద్దతు తెలియజేసారు.ఇది కూటమి ప్రభుత్వ విజయమని హర్షం వ్యక్తం చేశారు.అలాగే ఈ నెలాఖరు నుండి ఉద్యోగ పదవీ విరమణ చేయనున్న మున్సిపల్ కమీషనర్ రామ్మోహన్ రావు సేవలను కౌన్సిలర్లు శ్లాఘించారు.పట్టణంలో బోర్ల ఏర్పాటు ,రిపేర్ల విషయాలపై అధిక మొత్తంలో ఖర్చులు చూయిస్తున్నారని వైసీపీ కౌన్సిలర్ మనోహర్ అధికారులను నిలదీశారు.అంతా పారదర్శకంగానే జరుగుతుందని మున్సిపల్ డీఈఈ వివరణ ఇచ్చారు.డంపింగ్ యార్డు విషయంలో మున్సిపల్ ప్రతిపాదనలపట్ల ప్రభుత్వం నుండి మంచి స్పందన వచ్చిందని ఈ సమస్యలు త్వరలో గట్టెక్క నున్నాయని చైర్మన్ రాఘవేంద్ర కౌన్సిల్ కు తెలియజేసారు.పురపాలక సంఘ పరిధిలో పనిచేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు జాప్యం లేకుండా చెల్లించే ఏర్పాట్లు చేయాలని కౌన్సిలర్ రోశయ్య చైర్మన్ ను కోరారు. పలువురు కౌన్సిలర్లు పారిశుధ్యం ,విద్యుత్ స్తంభాల ఏర్పాటుపై శ్రద్ధ తీసుకోవాలని అధికారులను కోరారు.



### ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా...
# అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలి
#### తూకాల్లో తేడాలు ఉండకూడదు:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మే 27సూర్య న్యూస్:** ప్రజలకు రేషన్ సరుకులు సక్రమంగా అందేలా అన్ని దశల్లో పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సివిల్ సప్లైస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక చాణిక్యపురి కాలనీలో ఉన్న సివిల్ సప్లయిస్ మండల స్థాయి స్టాక్ పాయింట్ లను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్‌పి షాప్‌లకు సరఫరా చేసే రేషన్ సరుకుల నాణ్యతను పరిశీలించారు. అంగన్వాడీలకు సరఫరా చేసే టేక్ హోమ్ రేషన్ కి సంబంధించిన కందిపప్పు, ఆయిల్ ప్యాకెట్లను పరిశీలించారు.తూకాలు వేసే యంత్రాలను పరిశీలించారు. స్టాక్ పాయింట్స్‌లో ఏఏ వస్తువులు ఎంత స్టాక్ ఉన్నాయని రిజిస్టర్ల నుపరిశీలించారు. తనిఖీలు ఎలాజరుగుతున్నాయి, నెలలో ఎన్ని సార్లు తనిఖీలు చేశారు అని కలెక్టర్ ఆన్లైన్ రిపోర్ట్ ద్వారా పరిశీలించారు. రెవెన్యూ, సివిల్ సప్లైస్ అధికారులు తప్పనిసరిగా తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.తూకాల్లో తేడాలు ఉండకూడదని, ప్రజలకు సక్రమంగా రేషన్ సరుకులు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా ఫిర్యాదులు రాకుండా చూడాలని కలెక్టర్ అధికారుల ను ఆదేశించారు.కార్యక్రమంలో సివిల్ సప్లిస్ డిఎమ్ నాగసుధ, డీఎస్ఓ రాజా రఘువీర్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.





EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సి.సి రోడ్డు పనులను పరిశీలించిన

# గువ్వల రమేష్ రెడ్డి



**చౌడేపల్లి మే 27 సూర్య న్యూస్ :** మండలం కేంద్రంలో గల పాత బోయకొండ రోడ్డు ఆర్చి వద్ద నుండి శ్రీనివాస్ కళ్యాణ్ మండపం వరకు జరుగుతున్న బిసి రోడ్డు నాణ్యత పనులను తెలుగు దేశం పార్టీ మండలాధ్యక్షులు గువ్వల రమేష్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎక్కడ గాని నాణ్యత లో రాజీపడే పని లేదని,అటు అధికారులకు,ఇటు కాంట్రాక్టర్ కు సూచించడం జరిగినది.

# యోగపై శిక్షణ





**రుద్రవరం మే 27 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ భవనంలో 21వ అంతర్జాతీయ యోగ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఎంపీడీవో భాగ్య లక్ష్మి అధ్యక్షతన జరిగిన యోగ శిక్షణ కార్యక్రమానికి మాస్టర్ ట్రైనర్ నీరజ, అసిస్టెంట్ ట్రైనర్ కాశిరెడ్డిలు శిక్షణను అందించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ శిక్షణలో పాల్గొన్న అన్ని ప్రభుత్వ శాఖల అధికారులకు యోగ లో వివిధ రకాల ఆసనాలను ట్రైనర్లు నేర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు , రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఎమ్మెల్ హెచ్‌పిలు, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

## యోగాభ్యసనంతో మనసుకు

# ప్రశాంతత సాధ్యం


**హొళగుంద మే 27 సూర్య న్యూస్:** మానవ జీవితానికి యోగాభ్యసనంతో మనసుకు ఎంతో ప్రశాంతత సాధ్యమని ఎంపీడీవో విజయ లలిత అన్నారు. ఈ సందర్భంగా



మండల కేంద్రంలోని స్థానిక ఆర్బికే గోడౌన్ నందు యోగా డే ఉద్దేశించి యోగా ట్రైనర్లతో సచివాలయ సిబ్బంది, అంగన్వాడీ వర్కర్లు ఆయాలకు యోగాసనాల అభ్యసనాన్ని నిర్వహించారు. ఇందులో అధికారులు సైతం యోగాసనాలు చేసి వాటి వల్ల కలిగే లాభాలను యోగా ట్రైనర్లు పిడి రామదాసు మరియు ఇతరుల ద్వారా తెలుసుకున్నారు. పలు ఆసనాలు, యోగా చేయటం వల్ల పలు రోగాల నుండి ఉపశమనాన్ని కలిగించుకోవచ్చునని యోగా ట్రైనర్ రామదాసు అన్నారు. అలాగే ప్రతిరోజు తూచా తప్పకుండా యోగాలు ఆసనాలు చేయటం వల్ల శరీరంలో పెరిగే కొవ్వును మరియు బిపి షుగర్ వ్యాధుల నుండి అప్రమత్తంగా ఉంటూ మానసిక రుగ్మతలకు లోను కాకుండా ఉండవచ్చునని అన్నారు. అంతేకాకుండా ప్రతిరోజు చైతన్యవంతులుగా ఉత్తేజతులుగా ఉండవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జగన్నాథం, అంగన్వాడి సూపర్వైజర్ షీబారాణి, మరియు సిఆర్పిలు రేణుక, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ వర్కర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ వీఆర్వో వీరన్నగౌడ్‌కు నివాళి

**మంత్రాలయం మే27 సూర్య న్యూస్** మండలం లో చెట్నైహాళ్లి గ్రామ రిటైర్డ్ వీఆర్వో వీరన్నగౌడ్ అనారోగ్యంతో బాధ పడుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. విషయం




తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి , టీటీడీ పాలకమండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి వీరన్న గౌడ్ కుటుంబాని ఫోన్లో పరామర్శించగా వైస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి గ్రామానికి చేరుకుని వీరన్నగౌడ్ భౌతిక కాయం కు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వీరితో పాటు వైస్సార్సీపీ మండల అధ్యక్షులు జి. భీమారెడ్డి , వైస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి , సర్పంచ్ అంజినయ్య, మాజీ సర్పంచ్ వెంకటేశ్, అల్లింగప్ప, ఎంపీటీసీ సభ్యుడు రామాంజనేయులు, ముఖ్య నాయకులు తదితరులుఉన్నారు.

## ప్రమాదాలు జరగకుండా....

# చర్యలు చేపట్టాలని ఆందోళన

**సీతారామపురం మే 27 సూర్య న్యూస్ :** మండలంలోని పబ్బులేటి పల్లి గ్రామ సమీపాన గల జాతీయ రహదారి 167 బి వద్ద ప్రమాదాలు జరగకుండా పలు సూచిక బోర్డులను, రోడ్డుకు





ఇరువైపులా డివైడర్లను ఏర్పాటు చేయాలని పబ్బులేటి పల్లి సర్పంచ్ మద్దినేని ఆదెయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో భాగంగా చేపట్టిన జాతీయ రహదారి 167 బి ప్రజలకు అందులో బాటులోకి వచ్చినప్పటి నుండి పబ్బు లేటిపల్లి వద్ద ఉన్న జాతీయ రహదారిపై అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో పబ్బులేటి పల్లి గ్రామ సమీపాన నేషనల్ హైవే మలుపు వద్ద రోడ్డుకు ఇరుపక్కల డివైడర్లు లేకపోవడంతో ట్రాక్టర్ అదుపుతప్పి కాలువలోకి దూసుకెల్లడం అంతేకాకుండా మంగళవారం పబ్బు లేటి పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి బైకు నడుపుతుండగా అదుపుతప్పి కాలువలోకి వెళ్లడం జరిగింది. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు, నేషనల్ హైవే కాంట్రాక్టర్ చర్యలు తీసుకుని రహదారికి ఇరువైపులా డివైడర్లను, పలు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జాతీయ రహదారి నుండి పబ్బు లేటి పల్లి గ్రామంలోకి వెళ్లే అంతర్గత రహదారి వద్ద వెలుతురు లేకపోవడంతో దూర ప్రాంతం నుండి వచ్చిన ప్రయాణికులు రాత్రి పూట కాలినడకన జాతీయ రహదారి నుండి గ్రామానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.కావున గ్రామ రహదారి కూడలి వద్ద విద్యుత్ లైట్ల ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

# శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలి

**పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి...శిశుగృహ చిన్నారులకు డైరీ మిల్క్ చాక్లెట్లు అందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మే 27సూర్య న్యూస్:**







శిశు గృహ కేంద్రంలో ఉన్న పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని కుటుంబ వాతావరణంలో పెంచాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక సి క్యాంప్ లో ఉన్న శిశు గృహ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ శిశు గృహ లో ఉన్న సదుపాయాలు, పరిసరాలను పరిశీలించారు.శిశు గృహ అంతా కలియ తిరిగారు.లివింగ్ రూమ్,ఫీడింగ్ రూమ్,వంట గది, టాయిలెట్ లు, కంప్యూటర్ గది, ఆఫీస్ రూమ్ అన్నీ పరిశీలించారు..శిశు గృహ లో ఉన్న పిల్లలతో వారికి డైరీ మిల్క్ చాక్లెట్లు అందించారు.ప్రస్తుతం ఎంతమంది చిన్నారులు శిశు గృహ లో ఉన్నారు, ప్రతి రోజు పిల్లలను డాక్టర్ పరీక్షిస్తున్నారా? వారికి పాలు ,ఇతర సంరక్షణ ఎలా చేస్తున్నారని కలెక్టర్ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. శిశు కేంద్రం ప్రారంభం అయినప్పటినుండి ఎంతమంది పిల్లలు ఉన్నారు. ఇప్పటివరకు ఎంతమందిని దత్తత ఇచ్చారు, పిల్లలను చూసుకోవడానికి రాత్రి సమయంలో ఎవరు ఉంటారు అని కలెక్టర్ శిశు కేంద్ర ఇంచార్జి మేనేజర్ ని అడిగి తెలుసుకున్నారు.శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం స్పందిస్తూ శిశు గృహ కేంద్రం 2006 సంవత్సరంలో ప్రారంభం అయిందని, 2006 సంవత్సరం నుండి ఇప్పటివరకు 132 మందిని దత్తత ఇవ్వడం జరిగిందని, అందులో ఇతర దేశాలకు 17 మందిని దత్తత ఇవ్వడం జరిగిందన్నారు.... ఇప్పుడు ప్రస్తుతం ఇద్దరు అమ్మాయిలు,ఒక అబ్బాయి ఉన్నారని తెలిపారు.ఒక అమ్మాయి మాట్లాడడానికి ఇబ్బందిగా ఉందని అధికారులు తెలుపగా స్పీచ్ థెరపీ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. డాక్టర్ వారానికి ఒక సారి వస్తారని, పిల్లలకు ఆరోగ్యం బాగోలేకుంటే క్రమం తప్పకుండా వస్తారని తెలిపారు.కలెక్టర్ శిశు గృహ కేంద్రంలోని లివింగ్ రూమ్ ను, కిచెన్ ను, బాత్రూమ్ లను పరిశీలిస్తూ శిశు గృహ సేవలు భేష్ గా ఉన్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.పిల్లల విషయంలో ఎలాంటి తప్పు జరగకుండా చూసుకోవాలని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు..శిశు గృహ పిల్లలను స్వంత పిల్లల్లా ప్రేమతో చూసుకోవాలని పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.శిశు గృహ కేంద్రంలో ప్రస్తుతం ఉన్న పిల్లలను దత్తత ఇవ్వడానికి ఆన్లైన్ పోర్టల్ లో వారి డేటా ను ఎంట్రీ చేశారా అని కలెక్టర్ సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.దత్తత ఇచ్చిన తరువాత పిల్లలు ఏ విధంగా ఉన్నారు అని ఫాలో అప్ చేస్తున్నారా?? అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.శిశు గృహ కేంద్రంలో డ్రైనేజ్ సమస్య, ఫ్లోరింగ్ బాగోలేదని, భవనానికి పెయింటింగ్, భవన మరమ్మతులు చేయించాలని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.. అందుకు సంబంధించిన ఎస్టిమేట్లు ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఎస్టిమేట్ చేయించి పంపాలని కలెక్టర్ ఐసిడిఎస్ పిడి ను ఆదేశించారు.ఇంతకి మించిన మెరుగైన భవనం ఏ, బి, సి క్యాంప్ క్వార్టర్ లలో ఉంటే చూడాలని, వాటిని కేటాయించే విధంగా కూడా చర్యలు తీసుకుంటామన్నారు. సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు.కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, జిల్లా బాలల సంరక్షణ అధికారి శారద, శిశు గృహ కేంద్రం ఇంచార్జి మేనేజర్ మెహతాజ్ బేగం, తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడు భారీ కాన్వాయ్ తో తరలి వెళ్లిన

# టిడిపి కస్తూరి,మాచినేని సైన్యం

**రైల్వే కోడూరు మే 27 సూర్య న్యూస్:** ప్రతి ఏటా ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్త కన్నుల పండుగ జరుపుకుంటున్న మినీ మహానాడు కార్యక్రమంకు తెలుగుదేశం పార్టీ






కార్యనిర్వాహ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాచినేని విశ్వేశ్వర నాయుడుల ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు భారీ కాన్వాయ్ తో మహానాడు కార్యక్రమానికి చలో కడప లో భాగంగా మొదటిగా చిట్వేలి పట్టణంలోని మూల రోడ్డు వద్ద ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిభారీ వాహనాలతో బయలుదేరిన కడప మిని మహానాడు కార్యక్రమానికి తరలి వెళ్లారు.ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాచినేని విశ్వేశ్వర నాయుడు లు పార్టీ కోసం పార్టీ ఆవిర్భావం నుండి పనిచేసిన ప్రతి కార్యకర్త కుటుంబానికి పూర్తిస్థాయిలో అండగా ఉంటామని కార్యకర్తల క్షేమమే తెలుగుదేశం పార్టీ సంక్షేమమని పార్టీ విజయానికి పార్టీ కోసం కష్టపడి పనిచేసి పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం తన వెంట ఉన్న ఏ కార్యకర్తను విస్మరించబోముని సీనియర్లకు పార్టీలో తగిన గుర్తింపు ఉండే విధంగా కార్యకర్తల సంక్షేమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు పార్టీ కోసం కష్టపడే పని చేసిన సీనియర్ నాయకులు ఎవరు నిరాశకు గురి కావద్దని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు కస్తూరి మాచినేని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కస్తూరి విశ్వనాధ నాయుడు రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాల భారీ ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## మాజీ మంత్రి ఇంట్లో చోరీ చేసిన

# నలుగురు అరెస్టు



**కొవ్వూరు మే 27 సూర్య న్యూస్:** జిల్లాలోని కొవ్వూరులో ఉన్న మాజీ మంత్రి మరియు ఎస్సీ కమిషన్ చైర్మన్ అయిన కేఎస్ జవహర్ ఇంట్లో జరిగిన చోరీ కేసులోని నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ పీ విశ్వం సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా అరెస్ట్ చేసిన వారిలో నాకు నాగదుర్గా ప్రసాద్ జంగారెడ్డిగూడెం ,శివరామకృష్ణ,వేగవరం, నందీశ్వరుడు,దొమ్మేరు మరియు చైతన్య శ్రీకాకుళం అనే యువకులు ఉన్నారు.ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి చోరీ చేసిన వస్తువులను మరియు నగదును రికవరీ చేశామని తెలిపారు.

## ఘనంగా సాయి లోకేష్

# 49వ పుట్టినరోజు వేడుకలు

**రైల్వేకోడూరు 27 సూర్య న్యూస్:** జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ 49వ పుట్టినరోజు సందర్భంగా రాజంపేట బిజెపి పార్టీ కార్యాలయం నందు పుట్టిన రోజున వేడుకను పురస్కరించుకునిబిజెపి సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కార్యకర్తలతో కలసి నియోజకవర్గాల్లో ఉన్న ప్రజల సమస్యలను సాయి లోకేష్ కి వివరించారు. కార్యకర్తలతో సాయి లోకేష్ మాట్లాడుతూ కార్యకర్తలంతా నూతన ఉత్తేజంతో రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి అహర్నిశలు శ్రమించి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

# అరెస్టు అక్రమం

**కూటమి ప్రభుత్వ వేధింపులు అత్యంత దారుణం**

**కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి**

**నెల్లూరు మే 27 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి గడిచిన 10 నెలల నుండి ప్రతిపక్షంపై వేధింపులే లక్ష్యంగా పని చేస్తోంది అని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అన్నారు.



తాజాగా మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని అరెస్టు చేయడం, కూటమి ప్రభుత్వ వేధింపులకు పరాకాష్టగా నిలుస్తోంది అని మండిపడ్డారు.అక్రమ కేసులో అరెస్టు చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలిపారు. బలమైన ప్రజా నాయకులను లక్ష్యంగా చేసుకుని “రెడ్‌బుక్ రాజ్యం”లో భాగంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం తన వ్యూహాన్ని కొనసాగిస్తోంది చెప్పారు.రుస్తుం మైన్స్‌లో ఎలాంటి అక్రమాలు జరగలేదని మైనింగ్ శాఖ జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో తేలింది అని అయినా కక్షపూరితంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి ని ఈ కేసులో తప్పుడు సెక్షన్స్ జోడించి అరెస్ట్ చేశారు అని,రెడ్ బుక్ పాలనలో ప్రశ్నించే గొంతుల్ని ఇలా అరెస్ట్ లతో నొక్కేయాలని చూస్తున్నారు అని తన అభిప్రాయం వ్యక్తం చేశారు .ఎన్ని కేసులు పెట్టినా ధైర్యంగా ఎదుర్కొంటాం.. భయపడేది లేదు.కూటమి ప్రభుత్వం అక్రమాలను ఎప్పటికప్పటికీ ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలిపారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ ద్వారా కేవలం ప్రశ్నించే గొంతులు పైనే ఇలా అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు.రానున్న రోజుల్లో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తది తెలిపారు.

# తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేటలో డొక్కా సీతమ్మ క్యాంటీన్

**పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పేదలకు అన్నదానం**

**జగ్గంపేట మే 27సూర్య న్యూస్:** పట్టణం లో పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్య నారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు. ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. గత సార్వత్రిక ఎన్నికలు అనంతరం పవన్ కళ్యాణ్ గారిని స్ఫూర్తిగా తీసుకుని తుమ్మలపల్లి రమేష్ నిర్విరామంగా జగ్గంపేటలో ఈ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని తుమ్మలపల్లి రమేష్ హాజరై అన్నదానాన్ని ప్రారంభించి పేదలకు వడ్డించారు.అనంతరం జనసేన నాయకులు మాట్లడుతూ ఆకలి అన్నవారికి లేదు అనకుండా అన్నం పెట్టిన అన్నపూర్ణ డొక్కా సీతమ్మ పేరుతో





రాష్ట్రంలో పవన్ కళ్యాణ్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని వారిని మా నాయకుడు తుమ్మలపల్లి రమేష్ స్ఫూర్తిగా తీసుకుని ఎన్నికల అనంతరం నుండి పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో రమేష్ తన సొంత నిధులతో ఈ కాంటీన్ నిర్వహిస్తున్నారని నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటకు సదూర ప్రాంతాల నుంచి ప్రజలు పలు అవసరాల నిమిత్తం వస్తుంటారని అలాంటి వారు భోజనం కోసం ఇబ్బంది పడకూడదని రమేష్ ఈ క్యాంటీన్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు,సత్తి సోమరాజు, కురుమళ్ళ నాగేశ్వరావు,ఉలిసి ఐరాజు, అరినే రాజేష్,గంధం శ్రీను, కనకరాజు, డ్రిల్ మాస్టారు, కొలమూరి బుజ్జి, కొలమూరు భద్ర, వంశీ, పద్మరాజు జగంపేట నియోజకవర్గం జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య

బుధవారం 28 మే, 2025

### ఫ్రీ వెన్షన్ ఆఫ్ సెక్సువల్ ఆఫెన్సెస్ ఎట్ వర్క్ ప్లేస్ చట్టంపై

# అవగాహన సదస్సు

**న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే రత్న ప్రసాద్**

**చింతలపూడి మే 27 సూర్య న్యూస్ :** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి






కె.రత్న ప్రసాద్ ఈరోజు చింతలపూడి కోర్టు ప్రాంగణము నందు పోష్ (ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ అఫెన్సెస్ ఎట్ వర్క్ ప్లేస్) చట్టం పైన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాల్లో మహిళల పైన లైంగిక దాడులను నిరోధించే భాగంగా ఈ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహిస్తున్నామని, ప్రతి సంస్థలలో మహిళల సమస్యలను పరిష్కరించడానికి కమిటీలను ఏర్పాటు చేసి, ఆ వివరాలను సంస్థలందు బహిరంగంగా పొందుపరచాలని సూచించారు. అలాగే అసంఘటిత కార్మికులకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కమిటీలు ఉంటాయని ఆయా జిల్లాలకు సంబంధించిన మహిళలకు సమస్యలు ఎదురైనప్పుడు ప్రత్యక్షంగా ఫిర్యాదు చేసుకోవచ్చని, అలాగే ఫిర్యాదు దారిని వివరాలను గోప్యంగా ఉంచుతారని తెలియజేశారు.చింతలపూడి జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బాలల పైన అత్యాచారాలు పెరిగిపోయాయని వీటిని నిరోధించడానికి సమాజంలో ప్రతి పౌరులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. బాలలపై ఎటువంటి అఘాయిత్యము జరిగిన వెంటనే దగ్గరలోని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులకు వైద్య సదుపాయాల నిమిత్తం తక్షణ పరిహారాన్ని అందిస్తారని తెలియజేశారు. అలాగే సాక్షుల వివరాలను గోప్యంగా ఉంచుతారని కావున ప్రజలు ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టానికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పి ఓ పి. మాధవి,జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సూపర్డెంట్ పి. జి.నాయుడు అడ్వకేట్ కేకేడి. భవాని, పోలీసులు పాల్గొన్నారు.

### వైయస్ఆర్ విగ్రహాలు కనపడకుండా

# పచ్చ తోరణాలు

**తోరణాలను తొలగించాలంటూ డీఎస్పీ, కమిషనర్ కు వినతి**

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్:** విగ్రహాలు కనపడకుండా ఉన్న తోరణాలను అధికారులు వెంటనే తొలగించాలని మంగళవారం పులివెందుల డీఎస్పీ మురళి నాయక్,



మునిసిపల్ కమిషనర్ రాముడు ని కలిసి వినతి పత్రం సమర్పించిన వైసీపీ నాయకులు. కడప పట్టణం లో జరుగుతున్న మహానాడు కార్యక్రమాన్ని సాకుగా చూపుతూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు పులివెందుల ప్రాంతం లో విచ్చలవిడిగా జెండాలు తోరణాలు కడుతూ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని, దివంగత నేత పులివెందుల ప్రజలు ఆరాధ్య దైవంగా భావించే మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాల చుట్టూ నీచ రాజకీయాలకు తెరలేపుతూ తెలుగుదేశం పార్టీ కి సంబంధించిన పసుపు తోరణాలు జెండాలు ఏర్పాటు చేసి వైఎస్సార్ విగ్రహాలు కనిపించకుండా చేసి పులివెందుల ప్రజల, వైఎస్సార్ అభిమానుల మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని, ఈ దుశ్చర్యల వలన ప్రజలు, పార్టీ శ్రేణులు తీవ్ర అసహనానికి లోనవుతున్నారు. కావున పులివెందుల ప్రాంతం లో వైఎస్సార్ విగ్రహాల చుట్టూ ఏర్పాటు చేసిన జెండాలను, తోరణాలను వెంటనే తొలగించి ఆహ్లాద వాతావరణానికి నాంది పలకాలని వైఎస్ఆర్సీపీ నాయకులు డీఎస్పీ ని, మునిసిపల్ అధికారులను కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ చైర్మన్ రసూల్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మెన్ హాఫీజ్, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, వైసీపీ సీనియర్ నాయకులు కోడి రమణ ఇతర వైసీపీ నాయకులు హరి, జహీర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

### వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో

# శాస్త్రవేత్తలు కార్యక్రమం

**మహబూబాబాద్ మే 27 సూర్య న్యూస్:** బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం బయ్యారం సొసైటీ మీటింగ్



హాల్ లో రైతులకు కోసం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ వ్యవసా య శాఖ జిల్లా అధికారి విజయ నిర్మల, కేవీకే మల్యాల ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి, మహబూబా బాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు హాజరై రైతులకు వానాకాలం సాగులో మెలు కువలు, పాటించవలసిన జాగ్రత్తలు రైతులకు తెలియజేశారు.అదే విధంగా జిల్లా వ్యవసాయ అధికారి పచ్చి రొట్టె విత్తనాలు పంట మార్పు గురుంచి రైతులకు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా బయ్యారం పాక్స్ చైర్మన్ మధుకర్ రెడ్డి పాల్గొని రైతులకు రసాయనిక ఎరువులు వాడకం, యూరియా వాడకం తగ్గించవలసిందిగా రైతులకు సూచించారు. అదే విధంగా కేవీకే మల్యాల కో ఆర్డినేటర్ మాట్లాడుతూ విత్తన శుద్ధి ఎంపిక గురుంచి, వరిలో వెదజల్లే పద్ధతి లో కలుపు, యాజమాన్యం గురుంచి రైతులకు తెలియజేశారు.వానాకాలం సాగుకు రైతులు సన్నద్ధం కావల్సిందిగా సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమనికి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న,కెవికే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మాలతి,మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు,ఏఓ రాజు,బయ్యారం మండల వ్యవసాయధికారి రాంజీ,కేవీకే మల్యాల శాస్త్రవేత్తలు క్రాంతికుమార్,రాంబాబు,వ్యవసాయ విస్తరణ అధికారులు రచన,తేజస్వి,అఖిల్,ఫయాజ్, నాగరజు, రైతులు పాల్గొన్నారు.

### యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా...

# ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలి

**: జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య**

**కర్నూలు మే 27సూర్య న్యూస్:** యోగాంధ్ర కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యోగాంధ్ర-2025,యోగ సాధన మరియు అవగాహన మాసోత్సవం సందర్భంగా యోగ కార్యక్రమాల ప్రచారం గురించి సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ తో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగ అవగాహన కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కి సూచించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించుకొనుటకు మన జిల్లాలోయోగ campaign నిర్వహించుకుంటున్నామని, ఈ యోగా క్యాంపెయిన్ నెలరోజుల పాటు నిర్వహించుకోవడం జరుగుతుందని, దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే యోగాపై ప్రజలకు అవగాహన కల్పించడం, సమాజంలో కొంతమంది మాత్రమే యోగ పై అవగాహన ఉందని, గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన కల్పించడం అవసరమన్నారు.యోగా అనేది రాష్ట్రవ్యాప్తంగా మారుమూల ప్రాంతాల గ్రామాల ప్రజలకు





కూడా వ్యాప్తి చెందాలని, అందరూ యోగా ను నేర్చుకొని వారి జీవితంలో ఒక భాగం చేసుకోవడం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందు కొరకే యోగా గురువుల చేత దాదాపు 300 మంది మాస్టర్ ట్రైనర్స్ కు శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. వీరు మండల స్థాయి లోని ట్రైనర్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మన జిల్లాలో దాదాపుగా 6800 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందని వీరు దాదాపు 10 లక్షల మంది జనరల్ పబ్లిక్ కి శిక్షణ ఇస్తారన్నారు, అంటే మన జిల్లాలో 10 లక్షల మంది యోగా నేర్చుకుని, యోగా చేసుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ ద్వారా యోగ పై ప్రజలకు విస్తృత ప్రచారం భవించాలని జాయింట్ కలెక్టర్ అన్నారు. డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కె వి ఆర్ ప్రసాద్, సైకాలజిస్ట్ జ్యోతిర్మయిలు కార్యక్రమానికి హాజరైన సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ కు యోగా గురించి అవగాహన కల్పించారు.కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి విజయ, జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్, మెప్మా పీడీ నాగ శివ లీల, జిల్లా రెసిడెన్షియల్స్ స్కూల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి,సోషల్ మీడియా ఇన్ఫ్లుస్సర్స్ రాజు, రంగస్వామి, రామాంజనేయులు, ఎస్ హర్షిత, తదితరులు పాల్గొన్నారు.

### పసుపు పండుగ...

# మహానాడుకు తరలిరండి

**రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా**

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక బేతేల్ చర్చ్ సమీప ఏరియాలలో మంగళవారం రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్. మహబూబ్ భాషా



మరియు తెదేపా నాయకులు కాంబల్లె. గంగాధర్ రెడ్డి, షేక్.ఖాసీం వల్లి కలిసి పుర వీధుల్లోని ప్రజలను మహానాడు కార్యక్రమానికి తరలి రావాల్సిందిగా అభ్యర్థించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజల ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా పలకరిస్తూ బడుగు బలహీన వర్గాల కోసం స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అవుతుందని వారికి తెలిపారు. కడప నగరంలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమం మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు పాల్గొని కార్యక్రమం విజయవంతానికి కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ అందిస్తున్నటువంటి పథకాల గురించి వివరిస్తూ, ప్రతి ఇంటి నుండి తరలిరావాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రమీజా, శామీర్, సమద్, నజీర్,జోష్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాడే కోసం సంసిద్ధత



**జగ్గయ్యపేట మే27 సూర్యన్యూస్** జూన్ 21 న అంతర్జాతీయ యోగా డే ప్రపంచ వ్యాపితంగా జరుగనుంది. జిల్లాలో దీనిని జయప్రదం చేయడా నికి సన్నాహక యోగా శిక్షణ కార్యక్రమాలను నెలరోజులపాటు నిర్వహిం చాలని కలెక్టర్ లక్ష్మీశా ఆదేశించారు.ఈ మేరకు మంగళవారం స్థానిక మార్కెట్ యార్డ్ లో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ సిబ్బంది మరియు వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి

**హిందూపురం మే 27సూర్య న్యూస్:** పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆదేసానుసారం శ్రీ సత్య సాయి జిల్లా డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా సూచనల మేరకు మాజీ



ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సంధర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ యం. ఇ. కిఫాయతుల్లా పట్టణ నడిబొడ్డున వున్న నెహ్రూ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కిఫాయతుల్లా మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత అనేక సంస్కరణలు చేపట్టారు. ఆయన ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ రంగాల్లో సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. విద్యా రంగంలో ఆయన ప్రాథమిక, ఉన్నత విద్యా సంస్థలను స్థాపించారు. అలాగే బహుళ-పార్టీ ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించారు. ఇది భారతదేశం యొక్క అభివృద్ధికి దోహదపడింది. కుల వివక్షత మరియు ఇతర సామాజిక అన్యాయాలను వ్యతిరేకించి సమాజంలో సమతాస్థితిని నెలకొల్పడానికి ప్రయత్నించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ప్రతినిధులతో కలసి మహానాడుకు తరలిన

# ఎమ్మెల్యే కాకర్ల సురేష్

**ఉదయగిరి మే 27సూర్య న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్మాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, టిడిపి



శ్రేణులు వివిధ వాహనాల్లో కడపకు మంగళవారం ఉదయం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పండుగ వాతావరణంలో, ఎంతో కోలాహలంగా, తెలుగుదేశం జెండాను ఊపి ప్రారంభించారు. నాయకులందరితో కరచాలం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా కావలి శాసనసభ్యులు దగుమాటి కృష్ణారెడ్డి వింజమూరుకు చేరుకోగా, ఆయనకు సాదరంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ప్రజా ప్రతినిధులు టిడిపి శ్రేణులు తో కలిసి ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి శ్రేణులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఎవరికైనా చిన్న ఇబ్బంది కలిగిన తోటి వారు సహాయం అందించాలన్నారు. క్రిటికల్ అయితే పార్టీ కార్యాలయానికి సమాచారం అందించి సహాయం అందుకోవాలని తెలిపారు. మూడు రోజులు జరిగే పసుపు పండుగను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి,8 మండలాల కన్వీనర్లు, ముఖ్య నేతలు టిడిపి శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు ఉన్నారు.

# దూదేకుల కులం..సంక్షేమానికి దూరం

**ప్రభుత్వమా...పరిష్కరించుమా.. నూర్ భాషా దూదేకుల సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు రఫీ**

**నెల్లూరు మే 27 సూర్య న్యూస్** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు మైనార్టీ కి చెందిన నూర్ బాషా దూదేకుల కులం దూరమయ్యిందని,సాంకేతిక లోపం కారణంగా వేలాదిమందికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా పోతున్నాయని వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నూర్ భాషా దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర యువత అధ్యక్షులు రఫీ ప్రభుత్వాన్ని ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీకి చెందిన దూదేకుల కులం బి సి బి కేటగిరీలో ఉందని సబ్సిడీ రుణాలు, ఇతర సంక్షేమ పథకాలు దరఖాస్తు చేసుకునేందుకు ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ లో బీసీ బి కేటగిరి లేకపోవడంతో మైనారిటీ కి చెందిన దూదేకులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే బీసీ బీ దూదేకుల ఆప్షన్ పొందుపరిచేలా చర్యలు తీసుకోవాలని సాంకేతిక లోపాలను సరి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో సుమారు 25 లక్షల పైచిలుకు నూర్ భాషా దూదేకుల కులస్తులు ఉన్నారని వీరికి ప్రభుత్వాలు ఎన్నికల ముందు రకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎటువంటి హామీలను అమలు చేయడం లేదని ప్రతిసారి దూదేకులు మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దూది ఏకే గుర్తుపై ఆధారపడే జీవనం సాగిస్తున్న దూదేకులకు ఎటువంటి ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వడంలేదని దీని పై దృష్టి పెట్టి తగిన ప్రోత్సాహం ఇచ్చి తమ వృత్తి అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అంతేగాక మైనారిటీ సబ్సిడీ రుణాలు, మైనారిటీ గురుకులాలలో ప్రవేశాలు, మైనారిటీ కోటాలో కో-ఆప్షన్ సభ్యత్వం, షాది తోఫా వంటి ముస్లిం మైనారిటీలకు అందాల్సిన ప్రయోజనాలలో దూదేకుల/నూర్ బాషా కులం దూరంగా ఉండవలసి వస్తుందని, సమస్యలను పోరాటాల ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తాత్కాలిక పరిష్కారాలు సాధించినప్పటికీ, అధికారుల వలన మళ్లీ అదే తప్పిదాలు పునరావృతం అవుతున్నాయని తెలిపారు. దూదేకుల కులంపై



ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇటువంటి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రస్తుతం, మైనారిటీ సబ్సిడీ రుణాల కోసం రూపొందించిన ఆన్లైన్ ఓబీఎమ్ఎమ్ ఎస్ వెబ్సైట్లో మైనారిటీ రుణాల కేటగిరీ లో బీసీ బీ దూదేకుల, లద్దాఫ్, పింజారీ/నూర్ బాషా, వంటి బీసీ-బీ కేటగిరీలోని మైనారిటీ కులాలకు సంబంధించిన ఆప్షన్ లేకపోవడం వలన లక్షలాది దూదేకుల యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోం దన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.173 కోట్లతో 15,000 మంది లబ్దిదారులకు 50% సబ్సిడీతో రుణాలు మంజూరు చేస్తున్నప్పటికీ, దూదేకుల సమాజం ఈ అవకాశాన్ని సద్వి నియోగపరుచు కోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలన్నీ పరిష్కరించెందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

### మహానాడులో ఉక్కు పరిశ్రమపై...

# ప్రకటన చేయాలి

**పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి**

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్ :** కడపలో నిర్వహిస్తున్న మహానాడులో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ప్రకటన చేయాలని పీసీసీ డెలిగేట్ వేలూరు శ్రీనివాసరెడ్డి డిమాండ్



చేశారు. పులివెందుల పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విభజన సందర్భంగా కడపలో సెల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని అప్పటి యూపీఏ ప్రభుత్వం చట్టంలో పొందించారన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్ పార్టీ అప్పట్లో అధికారంలోకి రాలేదన్నారు. విభజన సందర్భంగా అప్పటి ప్రతిపక్ష బీజేపి తాము అధికారంలోకి రాగానే ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో పాటు ఆంధ్రప్రదేశ్ కు పది సంవత్సరాలపాటు పాటు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటులో హామీ ఇచ్చారన్నారు. బీజేపి ప్రభుత్వం అధికారం చేపట్టి 11 సంవత్సరాలు పూర్తయినా అటు ఉక్కు పరిశ్రమ ఇటు ప్రత్యేక హోదా లేదన్నారు. 2014 లో టీడీపి, 2019లో వైసీపీ అధికారం చేపట్టినా విభజన అంశాలను పూర్తిగా విస్మరించారన్నారు. ఆ రెండు పార్టీలు మోదీ చేతిలో కీలుబొమ్మలుగా తయారయ్యాయని విమర్శించారు. ప్రస్తుతము కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. 11 నెలలు కావస్తున్నా ఇంతవరకు ఉక్కు ప్రస్తావన లేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి 11నెలలు పూర్తవుతున్న అభివృద్ధిలో శూన్యం అన్నారు. కానీ కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహానాడు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మహానాడులో కడప ఉక్కు పరిశ్రమపై స్పష్టమైన ప్రకటన చేయాలని శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు.

### నెమలపురి కుటుంబ సభ్యులు

# గొడుగులు పంపిణీ



**ఆత్రేయపురం మే 27 సూర్య న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో అనూస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెమలపురి కుటుంబ సభ్యుల సౌజన్యంతో గొడుగులను పంపిణీ చేశారు. అనంతరం ర్యాలి సందర్శకులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లండన్ ఫిజియోథెరపిస్ట్ మోహిత్ సీత, శ్యామ్ అన్నపూర్ణ లు పాల్గొన్నారు.

### సొంత ఖర్చులతో ఫిల్టర్ వాటర్ మోటార్‌కు

# మరమ్మత్తులు

**శింగనమల మే 27 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద ఉచిత ఫిల్టర్ వాటర్ కేంద్రాన్ని టిడిపి సీనియర్ నాయకుడు





లాయర్ ఈశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు ఎటువంటి ఇబ్బందిగా లేకుండా పేద ప్రజల కోసం మంచినీళ్లు ఉచితంగా సరఫరా చేశారు. ప్రస్తుతం మోటర్లు మరమ్మతులకు రావడంతో వెంటనే టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ అట్టే రామాంజనేయులు, అట్టే శంకర, జానుగొండ శ్రీనివాసుల సహకారంతో ప్రజలకు ఇబ్బందిగా కలగకుండా ఫిల్టర్ వాటర్ యధావిధిగా అందిస్తున్నారు. గోవిందరాయునిపేట, పోతురాజు కాలవ,సోదనపల్లి మూడు గ్రామాల ప్రజలకు మంచి నీళ్లు అందించాలనే ఉద్దేశంతో మోటర్లకు సొంత 12,500 ఖర్చు పెట్టి రిపేరు చేయించారు. మూడు గ్రామాలకు ప్రజలకు ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద ఫిల్టర్ నీళ్లు ఉచితంగా అందిస్తున్నట్లు వారు తెలియజేశారు.

### SC,ST ఉపాధ్యాయూల ప్రమోసన్ల పై

# కక్షిసాధిపు చర్యలు ఆపండి

**కర్నూలు మే 27సూర్య న్యూస్:** రాష్ట్రం లో విద్యాశాఖలో పరిషత్ ప్రధానోపాధ్యాయుల ప్రమోషన్ల లో ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు అన్యాయం జరిగిందని జీవో నెంబర్ 2



ప్రకారం రోల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా అన్యాయంగాప్రధానోపాధ్యాయుల పదోన్నతులు నిర్వహించాలని చూస్తున్నారని ఈరోజు 360 మంది స్కూల్ అసిస్టెంట్లను వెరిఫికేషన్ కోసం పిలిచిన విద్యాశాఖ ఎస్సీ, ఎస్టీల గురించి ఎలాంటి ప్రస్తావన చేయకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం2023లో హెడ్మాస్టర్లు ఎంఈఓ టూలు గా కన్వర్షన్ కావడం జరిగినది. ఆ వెంటనే రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారము ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టులను ఫిలప్ చేయడం కూడా జరిగినది.కానీ ప్రస్తుతం జరుగుతున్న 120 పోస్టుల పదోన్నతులలో ఎస్సీ, ఎస్టీలకు అరే కోసి పూర్తి అయిందని విద్యాశాఖ వర్గాలు నిర్లక్ష్యంగా సమాధానము ఇవ్వడం జరుగుతున్నది. కాబట్టి కూటమి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ పక్షాన నిలబడే ప్రభుత్వం అయినందున వెంటనే ఈ అంశం పైన దృష్టి సారించి ఎంఈఓ 2 పోస్టు వేరే కేటగిరీకి చెందినది అయినందువలన వాటిని కౌంట్ చేయకుండా120ప్రధానోపాధ్యాయుల పోస్టుల్లో రూరల్ రిజర్వేషన్ ప్రకారం రావలసిన 25 పోస్టులను ఎస్సీ ఎస్టీ స్కూల్ అసిస్టెంట్లకు కేటాయించి న్యాయం చేయవలసిందిగా డిమాండ్ చేయడం జరుగుతున్నది.ఈ కార్యక్రమంలో రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు జీవీ ఉజ్వల్ ,ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎల్లన్న, రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్. రామచంద్ర, ఎస్సీ ఎస్టీ ఫోరం రామాంజనేయులు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నరేష్ పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ప్రారంభమైన టీడీపీ మహానాడు

**ఎన్టీఆర్ బ్యూరో మే 27 సూర్య న్యూస్:** కడపలో తెలుగుదేశం పార్టీ మహానాడు కన్నులపండువగా మంగళవారం ప్రారంభమైంది. తొలిరోజు జరిగిన ప్రతినిధుల సభలో మైలవరం శాసనసభ్యులు, టీడీపీ మైలవరం ఇంచార్జి వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కార్యకర్తల ఆనందోత్సాహాల నడుమ అంగరంగ వైభవంగా మహానాడు ఆరంభమైంది. తెదేపా జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబునాయుడు పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పేదల సంక్షేమమే ప్రధాన అజెండాగా టీడీపీ ఆవిర్భవించగా, నేడు సీఎం చంద్రబాబు , టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ అన్న ఆకాంక్షలమేరకు పార్టీనినడిపిస్తున్నారు.మహానాడులో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఇటు చూసినా పచ్చని పసుపు తోరణాలతో మహానాడు ప్రాంగణం శుభప్రదంగా మారిందన్నారు. మైలవరం నియోజకవర్గంతో పాటు ప్రపంచవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఈ మహానాడుకు తరలిరావడం విశేషమన్నారు. మహానాడుకు విచ్చేసిన వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని





ఏర్పాట్లను తెలుగుదేశం పార్టీ పూర్తి చేసిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందిం చడానికి తెలుగుదేశం పార్టీ విశేష కృషి చేస్తుందన్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీని అన్న ఎన్టీఆర్ స్థాపించారని పేర్కొన్నారు. అన్న ఎన్టీఆర్ స్ఫూర్తినే నేడు పార్టీ అధినేత చంద్రబాబు పాటిస్తున్నారని పేర్కొన్నారు.అటు పేద ప్రజల సంక్షేమంతో పాటు రాష్ట్ర సుస్థిర అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఏపీలో పాలన కొనసాగిస్తుందన్నారు. తెలుగుజాతికి ప్రపంచవ్యాప్తంగా కీర్తి శిఖరాలను అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన అశేష తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు కృతజ్ఞతలు తెలిపారు.

### నేడు డాక్టర్ విజయకుమార్...

# 10వ వర్ధంతి సందర్భంగా సంతాప సభ

**ఉదయగిరి మే 27 సూర్య న్యూస్ :** నేడు ఉదయగిరి లోని వేణు నర్సింగ్ హోమ్ నందు ఉదయం 11 గంటలకు జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు సారా వ్యతిరేక ఉద్యమ





నిర్వాహకులు, అక్షరాస్యతా ఉద్యమం నాయకులు,నెల్లూరు హాస్పిటల్ వ్యవ స్థాపకులు అయిన డాక్టర్ విజయకు మార్ పదవ వర్ధంతి సందర్భంగా సంతాప సభ జరుగుతుందని జన విజ్ఞాన వేదిక ఉదయగిరి మండల శాఖ అధ్యక్షులు షేక్ గాజుల మున్నా అన్నారు.అదే విధంగా ఈ సంతాప సభలో డాక్టర్ విజయకుమార్ అభిమానులు,జన విజ్ఞాన వేదిక నాయకులు, కార్యకర్తలు, వివిధ స్వచ్ఛంద సంస్థల నాయకులు, సామాజిక కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ కె వేణుగోపాల్ మరియు ఉదయగిరి జిల్లా సాధన కమిటీ అధ్యక్షులు పాల్గొంటారని తెలిపారు . అలాగే ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కార్యదర్శి మహమ్మద్ అలీ, కోశాధికారి సురేష్ కుమార్ పాల్గొంటారని అన్నారు.

### ఉచిత ఐఓఎల్ కంటి శిబిరమును పేద ప్రజలు...

# సద్వినియోగం చేసుకోండి : యువర్స్ ఫౌండేషన్

**ధర్మవరం మే 27 సూర్య న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) లో జూన్ 1వ తేదీ ఆదివారం ఉదయం ఎనిమిది గంటల



నుండి మధ్యాహ్నం12 గంటల వరకు ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్య దర్శి జయరాం, కోశాధి కారి వంకదారి మోహన్ క్యాంపు చైర్మన్ షేక్ సికిందర్ తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని స్వాతి క్లినిక్ లో శిబిరమునకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూప్రతి నెల మొదటి ఆదివారం నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు( బెంగళూరు వెస్ట్ లయన్స్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి) వారు, యువర్స్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ వైద్య శిబిరం నందు వైద్యులచే కంటి శుక్లములు ఉన్న వారిని ఉచితముగా ఐ ఓ ఎల్ ఆపరేషన్లు చేయబడును అని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును ప్రసాదించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ రాధాకృష్ణ,, ఫాస్ట్ ప్రెసిడెంట్ వైకె శ్రీ నివాసులు, ఏ .ఎల్. కే. కోటేశ్వరరావు, డాక్టర్ బి వి.సుబ్బారావు, వీ. ఆర్. సి.గుప్తా, చాంద్ భాషా , బండి నాగేంద్ర, ఓ. వి. ప్రసాద్, సీకే రామాంజనేయులు కేతా. లోకేష్- కౌన్సిలర్ పాల్గొన్నారు.

### రూ. 60 కోట్ల విలువైన 650-2 సర్వే నంబర్ జరిగిన

# భారీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

**ధర్మవరం మే 27 సూర్య న్యూస్** పట్టణంలోని 60 కోట్లు విలువచేసే సర్వేనెంబర్ 650-2 పై భారీ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించండి అని కోరుతూఆర్డీవో మహేష్ కువినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ముసుగు



మధు, సిపిఐ పట్టణ కార్య దర్శి పూలశెట్టి రవికుమార్ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ మాట్లాడుతూ.పట్టణంలో బెంగళూరు వెళ్లే రోడ్డు నందు గల 650-2 సర్వే నంబర్ లో 60 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని పేదల పేర్లు చెప్పుకొని ప్లంబర్స్ యూనియన్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కుమ్మక్కై ఆ ప్రభుత్వ భూమిని అర్హులైన ప్లంబర్ల కు అందకుండా తమ బినామీ పేర్లతో ఆ భూమిని అంతా నొక్కేశారు అని ఆవేదన వ్యక్తం చేశారు.వీరికి అప్పటి తాసిల్దార్ రమేష్ అవినీతి అక్రమార్కులకు పూర్తిగా సహకరించారు అని తెలిపారు.1996 లో ప్లంబర్స్ అంతా ఒక యూనియన్ గా ఏర్పాటు చేసుకొని పట్టాల కోసం ప్రభుత్వాన్ని విన్నవించుకోగా వారికి మంజూరు చేసింది అని తెలిపారు.అయితే సదరు భూమి మాది అంటూ పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు కోర్టును ఆశ్రయించడంతో అప్పటినుంచి అది పెండింగ్లో పెట్టడం జరిగిందన్నారు గత వైసిపి ప్రభుత్వంలో భూమి యజమానులు ప్లంబర్స్ యూనియన్ రాజీమార్గంలో పరిష్కరించుకోవాలని కోర్టు తీర్పునిచ్చింది అని తెలిపారు.దీన్ని ఆసరాగా చేసుకున్న ప్లంబర్స్ యూనియన్ ముసుగులో అప్పటి అధికార పార్టీని అడ్డుపెట్టుకొని భూమి యజమానులను బెదిరించి మరోవైపు అసలైన ప్లంబర్స్ ని కూడా తొక్కి పెట్టేసి యూనియన్ పేరు చెప్పుకొని ముగ్గురు వ్యక్తులు దాదాపు 30 నుంచి 35 పట్టాలు తమ బినామీ పేర్లతో దోచేశారు అని మండిపడ్డారు.పట్టాలు ఇచ్చినందుకు అప్పటి ఎమ్మార్వో రమేష్ బాబు, మున్సిపల్ కమిషనర్ కూడా 21,24,66 నెంబర్ గల పట్టాలు బినామీ పేర్లతో కేటాయించి వాటి అమ్మకం ద్వారా వచ్చిన డబ్బును సదరు తాసిల్దార్, అప్పటి కమిషనర్ కు నజరానాగా ఇచ్చినట్లు సమాచారం అని తెలిపారు. కావున 60 కోట్ల విలువైన 2 ఎకరాల భూమి కేవలం యూనియన్ లోనీ ముగ్గురు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లింది అని తెలిపారు. ఆ ముగ్గురిలో డి. రాజు, డి సురేంద్రలు అన్నదమ్ములు ఉన్నారని తెలిపారు.మరో వ్యక్తి ఎన్. లతీఫ్ కూడా ఉన్నారని తెలిపారు. రూ. 60 కోట్ల విలువ చేసే 2 ఎకరాల భూమిని యూనియన్ ముసుగులో తల్లి, తండ్రి, సోదరి, తోడల్లుడు, కూతురు, మరదలు, మేనల్లుడు, సోదరుడు, అత్త, స్నేహితుల పేర్లు పెట్టీ నిండా దోచేసారాన్నారు. వీరిపై చట్టబద్ధంగా విచారించి అసలైన అర్హులకు విలువైన పట్టాలు అందేలా చర్యలు తీసుకొనీ సదరు వ్యక్తులపై 420 కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం నాయకులు ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు,తాజుద్దీన్, రామకృష్ణ, రామసుబ్బయ్య,సురేంద్ర,నాగేంద్ర, చిన్న, జనార్దన్, మహిళా సమైక్య నాయకులు లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కరోన భయం వద్దు

### ధైర్యంగా ఉండండి, బోగస్ మాటలు నమ్మకండి...చెట్టుపేరుచెప్పుకొని,కాయలుఅమ్ముకోవడమే,కరోనా విజృంభణ

**కాంగ్రెస్ నాయకులు గురజాల గోపి జిల్లా నాయకులు**

**పినపాక మే 27 సూర్య న్యూస్ :** కోవిడ్ 19 తో ప్రపంచం దేశాలు అతలాకుతలమైపోయింది.కోట్లలో మరణాలు సంభవించాయి. కంటికి కనిపించని సూక్ష్మ జీవి కొరోన





మహమ్మారి వలన అన్ని వ్యాపార రంగాలు, ముఖ్యంగా మధ్యతరగతి, దిగువ స్థాయి ప్రజలు కరోనా వచ్చి ఐదు సంవత్సరాల కాలం గడుస్తున్నప్పటికీ ప్రజల్లో దాని యొక్క ప్రభావం తీరును ఇప్పటికీ మర్చిపోలేక పోతున్నారు. ఇదే అదునుగా కొందరు మందులు తయారు చేసేవారు, వైద్యరంగంలోని కొంతమంది వైద్యులు కూడగట్టుకుని ప్రజల్లో మరొకసారి కరోనా మహమ్మారి విజృంభన అనే నినాదంతో ప్రజల్ని భయకంపితులను చేస్తూ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని డబ్బు సంపాదించాలనే ధ్యేయంతో ప్రచారాలు కొనసాగిస్తున్నారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గురజాల గోపి తెలిపారు.అయితే అలాంటి ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కనీస జాగ్రత్తలు, శుభ్రతలు, తీసుకుంటే సరిపోతుందని మేధావులు, కొందరు ప్రముఖ వైద్యులు తెలియజేస్తున్నారని అన్నారు. కొందరు ఫార్మాసిస్టులు కంపెనీలలో తయారయ్యే మందులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసుకోవడంలో భాగంగా అలాగే కార్పొరేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు కొందరు, అమాయకులైన మధ్య తరగతి కుటుంబ రోగుల వద్ద వైద్య చికిత్సల పేరుతో అధిక డబ్బులు దండుకోవచ్చనే దుర్బుద్ధి తో కరోనా వైరస్ మళ్లీ విజృంభిస్తుందని ప్రచారాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. రానున్న వర్షాకాలంలో, ప్రస్తుతం ఆకాశంలో మేఘావృతాలు కమ్ముకుంటున్న దృశ్య అక్కడక్కడ ఉమ్మడి రెండు రాష్ట్రాల జిల్లాలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నటువంటి సందర్భాలు మనం చూస్తూనే ఉన్నాం, ఈ నేపథ్యంలో జలుబు, ఆయాసం, దగ్గ జ్వరం లాంటి సీజనల్ వ్యాధులు ప్రతి చలికాలం వర్షాకాలం వస్తూ,పోతూనే ఉంటాయి. అయితే సీజనల్ వ్యాధులను కూడా కొందరు వైద్యులు కరోనా వైరస్ లక్షణాలు ఉంటున్నాయని పేషంట్లకు భయాన్ని నూరిపోసి వేలకు వేలు పరీక్షల పేరుతో డబ్బులు వసూలు చేసిన సందర్భాలు ఎన్నో చూస్తూనే ఉన్నాం అని అన్నారు. ప్రజలు మేధావులు, అలాగే అమాయకులు, సమయ సందర్భాలను బట్టి అర్థం చేసుకునే నైపుణ్యం కలిగిన వారు, వచ్చేది వర్షాకాలం కాబట్టి జలుబు ఆయాసం దగ్గ జ్వరం లాంటివి ఏవి సంభవించిన ప్రజలు భయపడవద్దు అని కోరారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు సంభవించినప్పుడు జనరల్ గా మందులు ఏవి తీసుకుంటామో అవే తీసుకొని, కాళ్ళు చేతులు మొహం శుభ్రం చేసుకుంటూ కనీస జాగ్రత్తలు పడితే సరిపోతుంది, అంతేకానీ ప్రతిదానికి కరోనా అనే రంగును పూల్చవద్దని మేధావులు విజ్ఞులైన ప్రముఖ వైద్యులు పేర్కొంటున్నారని తెలిపారు. గత ఐదు సంవత్సరాల క్రితం కరోనా మహమారితో ఆర్థికంగా, మానసిక, శారీరక ఇబ్బందులు ఎదుర్కొని దేశ ప్రజలు ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడతున్నారని అలాంటి వారికి ధైర్యానిచ్చి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గురజాల గోపి ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు.

సూర్య
బుధవారం 28 మే, 2025

# బిజెపిసాయి లోకేష్‌కి...

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రూపేష్ రెడ్డి

**రైల్వే కోడూరు మే 27 సూర్య న్యూస్:** భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ జన్మదిన వేడుకను పురస్కరించుకొని రాజంపేట బిజెపి



కార్యాలయం నందు ఓబులవారి పల్లి బిజెపి మండల అధ్యక్షులు ముక్కా రూపేష్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సన్మానించి సాయి లోకేష్ కి 49వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై సాయి లోకేష్ తో చర్చించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత

## జవహర్ లాల్ నెహ్రూ

**కర్నూలు మే 27 సూర్య న్యూస్ :** భారత ప్రజాస్వామ్య సౌదానికి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నిర్మాత అని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష గారు అభిప్రాయ



పడ్డారు. మంగళవారం పండిట్ జవహర్లాల్ నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో జిలాని భాష మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారిని భారత ప్రధానమంత్రిగా ఎన్నుకున్నారని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. నెహ్రూ మంచి పరిపాలనా దక్షుడని, ఆగర్భ శ్రీమంతుడయినా నిరాడంబరుడని స్వాతంత్ర్య ఉద్యమంలో జైలు జీవితం గడిపాడని నెహ్రూ మంచి రచయితగా, పండితుడుగా, చరిత్రకారుడిగా భారతదేశ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగారని దేశానికి మొదటి ప్రధాని అయ్యాక దేశాన్ని అనేక సంక్షోభాల నుండి గట్టెక్కించాడని నెహ్రూ గారు భారత ప్రజాస్వామ్య సౌధానికి నిర్మాత అయ్యాడని ఎన్నో సాగునీటి ప్రాజెక్టులు, ప్రభుత్వ రంగ సంస్థలయిన రైల్వేలు, విశ్వ విద్యాలయాలు, కర్మాగారాలు, వైద్య శాలలు, బీమా సంస్థలు బ్యాంకులు మొదలగునవి స్థాపించాడని నేడు ప్రధాని మోడీ ప్రభుత్వరంగ సంస్థలను అంబానీ ఆదానీలకు ప్రైవేట్ పరం చేయడం విడ్డూరంగా ఉందని ప్రజాస్వామిక విధానం ఐదేళ్ల ఎన్నికల విధానం వల్లనే మోడీ లాంటి సాధారణ వ్యక్తులు ప్రధాని కాగలిగారని జిలాని భాష అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో నియంతల మెడలు వంచేది ఎన్నికల విధానమేనని ఈ ఎన్నికల విధానం లేకపోతే భారతదేశం కూడా మరో మయన్మార్ లా తయారై ఉండేదని సమసమాజ స్థాపనే పరిపాలన లక్ష్యం కావాలని నెహ్రూగారు ఆకాంక్షించారని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఓబీసీ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, కాంగ్రెస్ నాయకులు పోతుల శేఖర్, ఎండ్లూరి లాజరస్, సయ్యద్ ఖాద్రి పాషా, సయ్యద్ నవీద్, బి సుబ్రహ్మణ్యం, అబ్దుల్ హై, డబ్ల్యూ సత్యరాజు, కిషోర్, ఆర్ ప్రతాప్, ఆశీర్వాదం, రాజేంద్రప్రసాద్, సిరాక్ భాష, జేమ్స్, నల్లన్న, రామాంజనేయులు, కేశవ రెడ్డి, రంగస్వామి, జాన్ సదానందం, శేఖర్, భాస్కర్, మొదలగువారు పాల్గొన్నారు.

# సిక్స్ వే రహదారిపైన నిర్వహించే ధర్నాను

## జయప్రదం చేయండి

**శింగనమల మే 27 సూర్య న్యూస్ :** నియోజకవర్గకేంద్రానికి దారి లేకపోవడం సిగ్గుచేటని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శింగనమలకు దారికోసం



పోరాడుదామని, ఉద్యమించి దారిని సాధించుకుందామని యువత తెలియజేస్తున్నారు. అనంతపురం నుండి తాడిపత్రి వరకు వెళ్ళు ఆరు వరుసల రహదారిలో శింగనమల క్రాస్ వద్ద శింగనమల నుండి అనంతపురంనకు పోవుటకు రహదారి లేకుండా చేయడంతో మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రహదారి సమస్యపైన సిక్స్ వే నుండి శింగనమల నుండి అనంతపురం పోవుటకు, తాడిపత్రి నుండి శింగనమలకు వచ్చుటకు కు ప్రత్యేకంగా రోడ్డు ఏర్పాటు చేయాలని నేడు అనగా బుధవారం నిర్వహించే ధర్నా కార్యక్రమంలో మండల ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పాము కాటుతో 5 సం"బాలుడు మృతి

**ఆత్రేయపురం మే 27 సూర్య న్యూస్ :** పాము కాటుతో ఐదేళ్ల చిన్నారి మృతి చెందాడు. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామం జనిపిరెడ్డి శ్రీరాములు,




భార్య నాగలక్ష్మి వీరికి ఇద్దరు సంతానం వీరిలో 5 సంవత్సరాల పెద్ద కుమారుడు, మంగళవారం మధ్యాహ్నం సమయంలో 1గంట కు ఆడుకుంటూ వారి ఇంటిలోనే మంచం కిందకు దూరాడు. అయితే అప్పటికే మంచం కిందకు దూరి ఉన్న పాము గమనించని ఆ బాలుడు ఆ పాము బాలుడిని కాటు వేసింది. తల్లి నాగలక్ష్మి బాలుడు ఏడి అని వెతకగా, మంచం కింద చూసేసరికి వికత జీవుడై పడి ఉండడంతో కొద్దిపాటి ప్రాణంతో కొట్టుమిట్టలాడుతున్న బాలుడిని చుట్టుపక్కల వారిని పిలిచి హుటాహుటిన కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వెళుతుండగా మార్గం మధ్యలో మృతి చెందాడు. అల్లారుముద్దుగా పెంచుకున్న బిడ్డ పోవడంతో తల్లితండ్రుల వాదన చూసి చుట్టుపక్కల వారు కంటతడి పెట్టారు.

# మాజీ మంత్రికి ఘన సన్మానం

**కొవ్వూరు మే 27సూర్య న్యూస్ :** ఏపీ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టబోతున్న మాజీ మంత్రి కే.ఎస్ జవహర్ ని కొవ్వూరులో ఉన్న ఆయన కార్యాలయంలో గోదావరి మేరీ మాత పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవ ఫాదర్ టీ జాన్ మంగళవారం నాడు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని ఆయన తెలిపారు మరియు





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా కొత్తపల్లి జవహర్ బాధ్యతలను స్వీకరిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సినీ హీరో కొవ్వూరులోని టిడిపి కార్యాలయంలో నూతన ఎస్సీ కమిషన్ చైర్మన్ ని దివంగత సినీ డైరెక్టర్ ఈవీవీ సత్యనారాయణ కుమారుడు మరియు ప్రముఖ సినీ హీరో అయిన ఈవీవీ ఆర్యన్ రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారి కుటుంబంలో జరగబోయే శుభకార్యానికి రావాలని ఆహ్వానం అందించారు.

# మండలానికి 60 క్వింటాళ్ల సబ్సిడీ

## వేరుశనగ విత్తనాలు మంజూరు

**- వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

**హొళగుంద మే 27 సూర్య న్యూస్:** మండలానికి 60 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు సబ్సిడీపై మంజూరైనట్లు మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ



సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ మండలంలోని వేరుశనగ విత్తనాలను పండించే రైతుల కోసం సబ్సిడీపై వేరుశనగ విత్తనాలు మంజూరయ్యాయని తెలిపారు. సబ్సిడీ విత్తనాలు క్వింటాలుకు మార్కెట్ ధర 9300 కాగా, ప్రభుత్వ సబ్సిడీ 40 శాతంతో 3720 ప్రభుత్వమే భరిస్తుందని, రైతు మాత్రం 5580 రూపాయలను అందించి సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను పొందవచ్చు అని అన్నారు. 30 కేజీల బరువు గల వేరుశనగ విత్తనాల బ్యాగు ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. మరిన్ని వివరాలకు సంబంధిత వ్యవసాయ అధికారి కార్యాలయానికి వచ్చి మిగతా విషయాలను తెలుసుకోవాలని సూచించారు.

# నెల రోజుల్లో కొత్త అక్రిడిటేషన్లు

**తక్షణమే ఉన్న కార్డుల గడువు పొడిగింపు కు ఉత్తర్వులు**

**నెల్లూరు మే 27 సూర్య న్యూస్** ఏపీయూడబ్లూజే నేతలకు ఐ అండ్ పీఆర్ డైరెక్టర్ హిమాన్షు శుక్లా హామీ వచ్చే నెల రోజుల్లో గా అర్హులైన జర్నలిస్టులు అందరికీ కొత్త





అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, ప్రస్తుతం ఉన్న కార్డులు రెన్యువల్ చేస్తామని ఐ అండ్ పి ఆర్ డైరెక్టర్ హిమాన్స్ శుక్లా చెప్పారు. అక్రిడేషన్ల గడువు పొడిగింపు, కొత్త కార్డులు మంజూరు తదితర అంశాలపై మంగళవారం మధ్యాహ్నం సమాచారం శాఖ డైరెక్టర్ హిమాంశు శుక్లా ని ఏపీయూడబ్ల్యూజే నాయకులు కలిశారు. ప్రస్తుతం ఉన్న అక్రిడేషన్ ల గడువు ఈ నెలాఖరుతో ముగుస్తున్న నేపథ్యంలో వాటిని తక్షణమే రెన్యువల్ చేయాలని, ఈనెల 30,31 తేదీలు ఆర్టీసీ కి సెలవు దినాలు అయినందున తక్షణమే బస్ పాస్ లు రెన్యువల్ కు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే మరోసారి అక్రిడిటేషన్ పొడిగింపు కు అవకాశం లేకుండా రెగ్యులర్ గా ఇచ్చే కొత్త అక్రిడేషన్ల ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని డైరెక్టర్ ను కోరారు. దీనిపై స్పందించిన డైరెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ ఈ రోజే అక్రిడిటేషన్ల గడువు పొడిగింపు ఫైలు పంపిస్తామని చెప్పారు. అలాగే జర్నలిస్టులు ఇబ్బంది పడకుండా ఈనెల 30వ తేదీ లోపే బస్ పాస్ లు రెన్యువల్ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండు లేక మూడు నెలల కాలానికి అక్రిడేషన్లను రెన్యువల్ చేస్తామని, అయితే ఈలోపే రెగ్యులర్ అక్రిడేషన్ల ప్రక్రియ కూడా నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అక్రిడేషన్లపై నియమించిన మంత్రుల కమిటీ కూడా దీనిపైన ఇప్పటికే పలు దఫాలుగా చర్చలు జరిపిందని, త్వరలోనే అక్రిడిటేషన్ కమిటీ జీవో వెలువడుతుందని శుక్లా తెలిపారు. డైరెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే విజయవాడ కమిటీ అధ్యక్షులు చావా రవి, కార్యదర్శి దారం వెంకటేశ్వరరావు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కంచల జయరాజ్, కార్యదర్శి దాసరి నాగరాజు, సామ్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రమణారెడ్డి, ఐజేయూ సభ్యులు షేక్ బాబు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆర్ రఘు, జి రామారావు, ఎం కోటిరెడ్డి పాల్గొన్నారు.

# మహానాడుకు తరలి వెళ్ళిన

## టిడిపి నాయకులు

**శింగనమల మే 27 సూర్య న్యూస్ :** కడప జిల్లాలో నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమంనకు శింగనమల మండల టిడిపి నాయకులు తరలివెళ్ళారు. మొదటి రోజు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తో కలిసి తెలుగు తమ్ముళ్లు మహానాడు కార్యక్రమంనకు హాజరయ్యారు. ఈ



కార్యక్రమంలో టీడీపి మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, టీడీపి సీనియర్ నాయకుడు లాయర్ ఈశ్వర్ రెడ్డి, టీడీపీ మాజీ మండల కన్వీనర్ చితంబరి దొర, చిదానంద నాయుడు, గుర్రం లక్ష్మినారాయణ, బెస్త శెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం తడిసిన మినుము పంట

**రుద్రవరం మే 27 సూర్య న్యూస్:** ఇటీవల గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షానికి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇందులో భాగంగానే రబిలో రైతులు సాగుచేసిన మినుము పంట కోత ఆలస్యం కావడంతో అకాల వర్షాలకు తడిసి పంట అంతా నేల





పాలవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి సమీపంలో గుట్టకొండ నరసింహ స్వామి గుడి ప్రాంతంలో రుద్రవరం గ్రామానికి చెందిన బాలస్వామి అనే రైతు సాగుచేసిన మినుము పంట పూర్తిగా తడిసి ముద్దయింది. మునుగుత్త చెల్లించి పెట్టుబడులు పెట్టి పంట సమయానికి వర్షానికి పంట అంతా తడిసి పూర్తిగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశాడు.

# నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్న

## నాయి బ్రాహ్మణులు

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్:** పులివెందుల పట్టణంలోని స్థానిక పాత మార్కెట్ నందు మంగళవారం నిర్వహించిన నాయి బ్రాహ్మణ సంఘం మీటింగ్ నందు నూతన




కార్యనిర్వహణ వర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడిగా మురళి, ఉపాధ్యక్షుడిగా మహేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర మాజీ నూర్ భాషా సంఘం అధ్యక్షులు రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి పాల్గొని నూతన అధ్యక్షుని ఉపాధ్యక్షున్ని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పడుతూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా హాజరైన వైసీపీ నాయకులను నాయి బ్రాహ్మణులు పూలమాలతో ఘనంగా సత్కరించారు.

# విద్యార్థుల కొరకు వసతి గృహాన్ని మంజూరు చేయండి

**మంత్రికి వినతి పత్రం అందజేసిన టిడిపి నేతలు**

**వేంపల్లె మే 27సూర్య న్యూస్:** పులివెందుల నియోజకవర్గంలోని 5 మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లెలో విద్యార్థుల కొరకు కమ్యూనిటీ వసతి గృహాన్ని మంజూరు చేయాలని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి కోరారు. మంగళవారం వేంపల్లెలోని రోడ్డు భవనాల శాఖ అతిథి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలా వీరాంజనేయ స్వామిని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నేతలు వసతి గృహం మంజూరు కొరకు వినతి పత్రాన్ని సమర్పించారు. మండలంలోని వేంపల్లె గ్రామంలో పెండ్లిమర్రి, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె మండలాల్లో పని చేస్తున్న ఉద్యోగులతో పాటు అయా మండలాల రైతులు, ప్రజలు నివాసం ఉంటున్నారని చెప్పారు. వేంపల్లెలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ కళాశాలలతో పాటు ప్రయివేటు జూనియర్ కళాశాలలు ఉన్నట్లు చెప్పారు. దీంతో ఆయా మండలాల నుండి వేంపల్లె గ్రామంలో ఉన్న కళాశాలలో



విద్యార్థులకు విద్యాను అభ్యసించేందుకు దూర ప్రాంతాల నుండి ప్రతి రోజూ విద్యార్థులు విద్యను నేర్చుకొనేందుకు వస్తున్నారని మంత్రి దృష్టికి తెచ్చారు. కాబట్టి ఆయా డిగ్రీ, జూనియర్ కళాశాలలో చదివే బాలికలకు, బాలురులకు ప్రత్యేక వసతి గృహాలను ఏర్పాటు చేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరారు. కమ్యూనిటీ వసతి గృహాలు ఉండడం వలన విద్యార్థులు ఆ వసతి గృహాల్లో ఉండి కళాశాలలకు వెళ్లేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. విద్యార్థులకు వసతి గృహాలు వేంపల్లెలో లేక పోవడం వలన చాలా మంది విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపి వేస్తున్నట్లు చెప్పారు. ఆయా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకు బాలుర, బాలికలకు ప్రత్యేక వసతి గృహాలను మంజూరు చేయాలని కోరారు. ఈ వినత పత్రం అందజేసిన వారిలో టిడిపి నేతలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### అంబేద్కర్ పోరాటంలో రమాబాయి

# కృషి మరువలేనిది

**కర్నూలు మే27సూర్య న్యూస్:** బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితంలో కానీ ఆయన చేసిన పోరాటంలో కానీ రమాబాయి అంబేద్కర్ కృషి మరువలేనిదని యస్సీ యస్టీ బిసి మైనార్టీ




మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి అన్నారు. స్థానిక మహిళా ఐక్యవేదిక ప్రధాన కార్యాలయంలో రమాబాయి అంబేద్కర్ 90వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి మరియు పట్నం రాజేశ్వరి లు మాట్లాడుతూ రమాబాయి అంబేద్కర్ తన త్యాగాల పునాదుల మీద బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఒక మేరు పర్వతంగా నిలబెట్టిందని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఒక్కో మెట్టు వెనుక రమాబాయి పంటి బిగువున బిగపట్టిన బాధ తాలూకు గాయాలు ఎన్నో ఉన్నాయని వారు అన్నారు. అంబేద్కర్ గారికి ఎల్లవేళల తోడు ఉంటూ ఎన్నో కష్టాలను అనుభవిస్తూ జీవితం సాగించడం అంటే రమాబాయి ఆత్మస్థైర్యం మనకు అర్థం అవుతుందని వారు తెలిపారు. బాబాసాహెబ్ అంబెద్కర్ ఉన్నత చదువులకోసం లండన్ వెళ్ళినప్పుడు ఎన్నో కష్టాలను అనుభవించి కుటుంబ బాధ్యతలును రమాబాయి ఒక్కరే నేరవేర్చుకుంటూ తన పిల్లలు ఆకలితో, అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయిన సందర్భంలో కూడా ఆమె అంబెద్కర్ కి ఎంతో మనోధైర్యాన్ని ఇచ్చి ముందుకు నడిపించిన గొప్ప మహిళ అని వారు అన్నారు. అంబేద్కర్ మనకు ఎంత చేశారో అంతే అంబేద్కర్ గారికి రమాబాయి చేశారన్నది జగమెరిగిన వాస్తవమని వారు అన్నారు. రమాబాయి త్యాగాల నిలువెత్తు రూపము బాబా సాహెబ్ అంబేద్కర్ అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ పాల్గొన్నారు.

### కుమారుడు పుట్టినరోజు సందర్భంగా...

# రక్తదానం చేసిన తండ్రి

**ప్రత్తిపాడు మే 28 సూర్య న్యూస్:** సౌమ్యుడు అందరి వాడు సేవా తత్పరుడు వెల్దుర్తి గ్రామానికి చెందిన వీరబాబు అనుష దంపుతుల ఏకైక కుమారుడు పుట్టినరోజు



సందర్భంగా తమ స్నేహితులతో కలిసి కాకినాడ శ్రీ యువసేన బ్లడ్ బ్యాంక్ నందు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. ప్రత్తిపాడులో వయో వృద్ధుల ఆశ్రమం




నందు పుట్టినరోజు పురస్కరించుకొని వృద్ధులకు అల్పాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రియాన్ ఆంటోనీ తండ్రి వీరబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేయడం సంతోషకరంగా ఉందని రక్తదానం చెయ్యడం వలన ఒకరి రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడవచ్చు అని అన్ని దానాల కంటే రక్తదానం అమోఘమైనదని అన్నారు. రక్తం లేక ఎంతో మంది బాధపడు తున్నరన్నారు. యువతీ యువకులు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని వీరబాబు కోరారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వారిని పలువురి అభినందించి రియాన్ ఆంటోనికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

### పోలీసుల ముసుగులో...

# దోపిడీకి యత్నం

**హైవేపై వాహనాలను ఆపి డబ్బులు గుంజించిన ఇద్దరు యువకులు అరెస్ట్**


**రాజమహేంద్రవరం మే27 సూర్య న్యూస్:** బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో హైవేపై వాహనాలను ఆపి, తాము పోలీసులమని చెబుతూ డబ్బులు గుంజిస్తున్న ఇద్దరు



యువకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని రాజమండ్రి తూర్పు జోన్ డీఎస్పీ శ్రీ విద్య, సీఐ కాశీ విశ్వనాథం సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల్లోకి వెళితే, హైవేపై రాత్రివేళల్లో వాహనాలను ఆపి పోలీసులు అని చెప్పుకుంటూ అసలు దారులను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు సమాచారం అందడంతో, బొమ్మూరు పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. తక్కువ సమయంలోనే ఇద్దరు అనుమానితులను పట్టుకొని విచారణ జరిపారు. విచారణలో వారు పోలీసులు కాదని, అసలు గుర్తింపు లేకుండానే నకిలీ స్టైల్లో నడుచుకుంటున్నట్లు తెలిసింది. అరెస్టు చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ప్రజలు ఇలాంటి మోసపూరిత చర్యల నుంచి అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పదంగా అనిపించిన వాళ్లను తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

### అమావాస్య సందర్భంగా ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతిహాలు

**హొళగుంద మే 27 సూర్య న్యూస్:** మండలంలోని ఎల్లార్తి గ్రామంలో కులమతాలకు అతీతంగా కొలవబడుతున్న ఎల్లార్తి హజరత్ షేక్షావలి దాదాలకు మంగళవారం



అమావాస్య సందర్భంగా భక్తులు ప్రత్యేక ఫాతిహాలను చదివించారు. అమావాస్య కావడంతో ఆంధ్ర కర్ణాటక మహారాష్ట్ర తదితర ప్రాంతాల నుండి భక్తులు అశేషంగా తరలి వచ్చి స్వామివారికి తమ మొక్కు బడులను తీర్చుకున్నారు. దర్గా నిర్వాహకులు వచ్చిన భక్తాదులకు అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.

# వైద్యులు సిఫార్సు లేకుండా స్కానింగ్ చెయ్యవద్దు

### జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా. సుజాత

**నెల్లూరు మే 27 సూర్య న్యూస్** జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వైద్యుల సిఫార్సులు లేకుండా ఎట్టి పరిస్థితులలోనూ స్కానింగ్ పరీక్షలు చేయకూడదని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారిణి డా. సుజాత తెలిపారు. మంగళవారం నగరంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం అమలు కొరకు జిల్లా స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. తొలుత జిల్లా స్థాయి సలహా సంఘం చైర్ పర్సన్ గా గైనకాలజిస్ట్ డా.సి.హెచ్ కిరణ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సందర్భముగా డి యం హెచ్ ఒ డా. సుజాత మాట్లాడుతూ జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు వైద్యుల రెఫెరల్ స్లిప్ లేకుండా ఎట్టి పరిస్థితులలోనూ స్కానింగ్ పరీక్షలు చేయకూడదని, వారు వైద్యం చేస్తున్న గర్భిణీ లకు కూడా సెల్ఫ్ రెఫెరల్ స్లిప్ తప్పనిసరన్నారు. ముఖ్య%శీ%గా ఆర్ఎంపి లు స్కానింగ్ పరీక్షలకు రిఫర్ చేయకూడదని ఆదేశించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు, ఆర్ఎంపి లపై చట్ట పరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లాలోని స్కాన్నింగ్ సెంటర్ ల





పై నెలకి 10 డెకాయ్ ఆపరేషన్ లు నిర్వహించుటకు కమిటీ తీర్మానించిందన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేద చట్టం జిల్లా స్థాయి సలహా సంఘం చైర్ పర్సన్ డా. కిరణ్ మాట్లాడుతూ ఎన్.ఎఫ్. హెచ్. ఎస్– 5 సర్వే లో పుట్టినప్పుడు లింగ నిష్పత్తి 1000 బాలురకు 1011 బాలికలు ఉన్నప్పటికి, జిల్లాలో భ్రూణ హత్యలు పూర్తిగా అరికట్టే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ఆడ పిల్లల పుట్టుక ఆవశ్యకత పై విస్తృత అవగాహన కల్పించాలని పిలుపు నిచ్చారు. ఈ జిల్లా స్థాయి సలహా సంఘ సమావేశములో డి.సి. హెచ్. ఎస్. డా.పరిమళ, పీడియాట్రీషన్ హెచ్.ఓ. డి. డా. సర్దార్ సుల్తానా, డి ఐ ఓ డా.ఉమామహేశ్వరి, డివిజనల్ ప్రోగ్రాం ఆఫీసర్ డా.పి ఎల్ దయాకర్, డి.ఐ.పి.ఆర్.ఓ సదా రావు, డెమో కె కనకరత్నం, ఎన్ జి ఓ ప్రతినిధులు కవితరెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### ఎంపి సిఫార్సుతో...

# పి.యం రిలీఫ్ ఫండ్ మంజూరు



**చౌడేపల్లి మే 27 సూర్య న్యూస్:** మండలం లోని పుదిపట్ల కు చెందిన వై.ఉదయ్ కుమార్ హార్ట్ సర్జరీ కోసం పీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా యాభైవేలు రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సిఫారసు మేరకు మంజూరు చేయడమైనది. పియం రిలీఫ్ ఫండ్ రావడానికి కృషి చేసిన శాసన సభ్యులు రామచంద్ర రెడ్డికి, పార్లమెంట్ సభ్యులు మిథునం రెడ్డి కి,జడ్ పి.టి.సి దామోదర్ రాజు కు ఉదయ్ కుమార్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

### వెంగమాంబ బ్రహ్మోత్సవాలపై...

# 30న సమీక్ష సమావేశం



**ఉదయగిరి మే 27 సూర్య న్యూస్ :** శ్రీ వెంగమాంబ పేరంటాలు అమ్మవారి బ్రహ్మోత్సవాలు వచ్చే నెల 15 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించడంతో ఏర్పాట్ల పై ఈనెల 30న అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో ఉషశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, ఆర్డీవో వంశీకృష్ణ మండలంలోని వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. అలాగే ఉత్సవాల సందర్భంగా తాత్కాలిక దుకాణాల వేలం పాటకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని ఆమె కోరారు.

### తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న

# టిడిపి ఇన్చార్జ్ కడ చైర్మన్ ముక్కా రూపానంద

**రైల్వే కోడూరు మే27 సూర్య న్యూస్:** టీడీపీ పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు జయంతి సందర్భంగా నిర్వహించే మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు ,నారా లోకేష్ , మంత్రులు ఎమ్మెల్యేలు, నాయకులతో కలిసి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ మరియు కూడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మహానాడు కార్యక్రమంలో పాల్గొని పార్టీ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఓబులవారిపల్లి మాజీ వైస్ ఎంపీపీ గూనిపాటి చెన్నరాయుడు, రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి హనుమల, గుండం చంద్రమోహన్, కల్లా చలపతి, గోనెపాటి, కిరణ్ కుమార్, వేణు పాల్గొన్నారు.

### విదేశాల్లో చిక్కుకున్న ధర్మవరం యువకుడికి

# మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆపన్నహస్తం: హరీష్ బాబు

**ధర్మవరం మే 27 సూర్య న్యూస్:** పట్టణానికి చెందిన యువకుడు సయ్యద్ ఫారూక్ ఇటీవల ఉపాధి కోసం సౌదీ అరేబియాకు వెళ్లిన సంగతి విదితమే. పుట్టపర్తికి చెందిన ఓ ప్రయివేట్



ఏజెంట్ ద్వారా డ్రైవర్ ఉద్యోగం నమ్మకంతో వెళ్లిన ఫారూక్ అక్కడ తీవ్రమైన మానవతా సంక్షోభంలో చిక్కుకున్నారు. గృహ శ్రమ పనులకు బలవంతంగా నెట్టివేయబడి, ఆహారం, నివాసం లేకుండా, జీతాలు లేని దయనీయ పరిస్థితుల్లో ఉన్నారని సమాచారం. అత్యంత బాధాకరంగా, ఫారూక్ పాస్‌పోర్టు కూడా స్వాధీనం చేసుకుని, స్వేచ్ఛను హరించారని కుటుంబ సభ్యులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఫారూక్, మంత్రి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హరీష్ బాబు తో వీడియో కాల్ ద్వారా తన పరిస్థితిని వివరిస్తూ సహాయం కోసం వేడుకున్నారు. ఇది చూసిన వెంటనే హరీష్ బాబు తీవ్ర ఆవేదనకు లోనై, తక్షణమే స్పందించి పరిస్థితిని రాష్ట్ర ఆరోగ్య,




కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కి తెలియజేశారు. సత్యకుమార్ యాదవ్ ఈ విషయాన్ని అత్యంత మానవతా దృక్పథంతో తీసుకొని, తక్షణమే కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి శ్రీ కీర్తివర్ధన్ సింగ్ కి అధికారిక లేఖ రాశారు. ఈ లేఖలో మంత్రి సత్య కుమార్ యాదవ్ మూడు కీలక అంశాలను పేర్కొన్నారు, ఫారూక్ ప్రాణ భద్రతను కాపాడాలి, అతని పాస్‌పోర్టును తిరిగి అందజేసి, భారత దౌత్య కార్యాలయం ద్వారా నిరంతర కమ్యూనికేషన్ ఏర్పాటు చేయాలి, భారతదేశానికి అతని తిరుగు ప్రయాణాన్ని తక్షణమే వేగవంతంగా పూర్తి చేయాలని. ఈ చర్యలతో పాటు, బాధితుని కుటుంబ సభ్యులను కలిసి భరోసా కలిగించిన హరీష్ బాబు ఇప్పటికే కేంద్ర విదేశాంగ శాఖ దృష్టికి ఈ విషయం చేరిన నేపథ్యంలో ఫారూక్ ని స్వదేశానికి రప్పించేందుకు అవసరమైన ప్రక్రియలు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ పరిణామం బీజేపీ నేతలు భారతీయుల హక్కుల పరిరక్షణకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో స్పష్టంగా తెలుస్తోంది. ధర్మవరం నియోజకవర్గానికి చెందిన ఓ సామాన్య యువకుడి విజ్ఞప్తిని అత్యంత ప్రాముఖ్యతతో తీసుకుని, రాష్ట్ర మంత్రివరకూ తీసుకెళ్లిన హరీష్ బాబు చొరవ ప్రజల్లో ప్రశంసనీయం అయింది. ఇది మనమంతా మానవతా దృక్పథంతో నిలబడవలసిన సందర్భం విదేశాల్లో బాధపడుతున్న తెలుగువారి పట్ల ప్రభుత్వ సహకారం కొనసాగుతుందని, బీజేపీ నాయకులు ప్రజల పక్షాన ఎప్పుడూ నిలబడతారని ఈ ఉదంతం మరోసారి రుజువు చేస్తోంది.

# కడప అభివృద్ధిపై కక్ష కట్టి మహానాడు జరపడమా..!

### పులివెందుల కాంగ్రెస్ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి

**పులివెందుల టౌన్ మే 27సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం కడప అభివృద్ధిపై కక్ష కట్టి ఒక పైసా నిధులు విడుదల చేయలేదని కాని కడపలో టీడీపి మహానాడు జరపడం చూస్తే కడపకు అవమాన పరచడేమేనని పులివెందుల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధ్రువ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం పులివెందులలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలకు ముందు 6 హామీలను ఇచ్చి అధికారంలోకి కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చాడని చెప్పారు. ఇచ్చిన హామీలను ఎడాది కావస్తున్నా అమలు చేయక పోవడం శోచనీయం అన్నారు. కడప అంటే చంద్రబాబుకు పడదని అలాంటి కడప గడపలో మహానాడు నిర్వహించడానికి సిగ్గు లేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణంపై కూడ దృష్టి పెట్టక పోవడంతో పాటు కేంద్ర వద్ద స్టీల్ ప్లాంట్ పై చర్చించలేదని చెప్పారు. మహానాడు లో 6 హామీలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రన్న కడపలో మహానాడు ఎందుకు నిర్వహిస్తున్నాడో ప్రజలకు ఎవరికి అర్థం కావడం లేదని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయమంటే మహానాడుకు దుబారాగా డబ్బులను ఖర్చు చేయడం జరుగుతున్నదని



చెప్పారు. పార్టీ మహానాడుకు జిల్లాలోని అధికార వ్యవస్థ అంతా అక్కడే విధులు నిర్వహించడం శోచనీయం అన్నారు. ప్రజలకు ఏమి చేశావని కడపలో మహానాడు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. కడపకు వచ్చిన పరిశ్రమలను తరలిస్తున్నావని చెప్పారు. మహిళాలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం కూడ ఇంత వరకు అమలు కాలేదని చెప్పారు. రైతులకు ఇచ్చే రైతు భరోసా, అమ్మబడి, ప్రతి మహిళకు 1500, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఎడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వలేదని చెప్పారు. వేంపల్లెలో రోడ్లు పరిస్థితి చాలా అధ్వానంగా మారింది. కూటమి నాయకులు వస్తారు పనులకు టెంకాయలు కొట్టుతారు వెళ్లి పోతారు. పనులు మాత్రం జరగవు అన్నారు. వేంపల్లె పంచాయతీ పరిధిలో కూడ పారిశుధ్యం చాలా అధ్వానంగా ఉందన్నారు. కడపకు ఏమీ చేశావని 5 లక్షలు జనాలతో మహానాడు నిర్వహిస్తున్నావు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కూటమి నాయకులు భజన కొట్టడం తప్పా ఏమీ లేదన్నారు. ఓట్లు వేసిన ప్రజల కోసం పాటు పడకుండా కూటమి నాయకుల కోసం పాటు పడడం దుర్మార్గం అన్నారు. పులివెందులలో స్టేడియం పనులు పూర్తి అయిన ఇంత వరకు కూటమి నేతలు ఒక మ్యాచ్ కూడ ఆడిచలేదని దుయ్యబట్టారు. కడప పైన సవతి ప్రేమ చాలించి కన్న తల్లి ప్రేమ చూపించాలని లేని పక్షంలో పీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి సహకారంతో పీసీసీ అధికార ప్రతినిధి తులసిరెడ్డి, డీసీసీ అద్యక్షురాలు విజయ జ్యోతి ఆధ్వర్యంలో టీడీపి అఫీసులను ముట్టడి చేస్తామని ధ్రువకుమార్ రెడ్డి హెచ్చరించారు.

## గ్రామస్తులకు చిరకాల కోరికను...

# నెరవేర్చిన కంబాల

**రామాలయం పై కృష్ణార్జున రథం విగ్రహం తయారీకి 2 లక్షల 30 వేలు రూపాయలు విరాళం**

**అడ్వాన్స్ గా 30,000 వేలు రూపాయలు చెల్లించిన కంబాల**

**తూర్పుగోదావరి /గోకవరం మే 27సూర్య న్యూస్:** రాజానగరం మండలం కలవచర్ల గ్రామస్తుల 30 ఏళ్ల నాటి చిరకాల కోరికను విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు నెరవేర్చారు. కలవచర్ల గ్రామంలోని రామాలయం పై కృష్ణార్జున రథం విగ్రహం ఏర్పాటు చేయడానికి, గత 30 సంవత్సరాల నుంచి, గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులము అనేక ప్రయత్నాలు చేశామని చివరికి ఫలితం దక్కలేదని కమిటీ సభ్యులు, గ్రామస్తులు తెలిపారు. ఇటీవలే కలవచర్ల గ్రామానికి వెళ్లిన కంబాల శ్రీనివాసరావు గారి దృష్టికి రాజానగరం బీజేపీ నాయకులు అడబాల గణపతి గారు తీసుకురాగా స్పందించిన ఆయన కృష్ణార్జున రథం చేయించడానికి ఎంత ఖర్చు అవుతుందని, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులతో చర్చించారు. శ్రీకృష్ణార్జున రథం విగ్రహం తయారీకి 2 లక్షల 81 వేలు రూపాయలు ఖర్చవుతుందని, 50 వేల రూపాయల వరకు విరాళాలను కమిటీ సభ్యులు సేకరించుకున్నామని తెలిపారు. మిగతా 2 లక్షల 30, వేలు రూపాయలు విరాళం ఇవ్వడానికి కంబాల శ్రీనివాసరావు ముందుకు వచ్చారు. మొదటి విడతగా 30,000 వేలు రూపాయలు అడ్వాన్స్ ను కమిటీ సభ్యుల సమక్షంలో శిల్పి తయారీదారుడికి సోమవారం రాత్రి గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండి కార్యాలయం వద్ద అందజేస్తారు. అలాగే 60 వేలు రూపాయలు విలువ చేసే మెటీరియల్స్ ను అందజేస్తానని పనులు ప్రారంభించాలని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. మిగతావి ఒక్కొక్కటిగా సాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, ఉంగరాల మణిరత్నం, సాంబశివరావు, మందపాటి సతీష్, కమిటీ సభ్యులు ఆదం శివరామకృష్ణ, వెంకటేశ్వరరావు, వరహాలరావు, సత్యనారాయణ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిలో పలు సినిమా థియేటర్లలో

# ఆకస్మిక తనిఖీలు

**థియేటర్ యాజమాన్యాలు నిబంధనలు కచ్చితంగా పాటించాలి**

**లోపాలు గల థియేటర్ లకు నోటీసులు జారీ చేస్తాం- జేసీ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం మే27సూర్య న్యూస్:** జిల్లాలో సినిమా హాళ్ల నిర్వహణ తీరును తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు క్షేత్ర స్థాయిలో తనిఖీలు స్థానిక సాయి కృష్ణ(అనుశ్రీ సినిమాస్), రంభ, ఊర్వశి, మేనక, సూర్య పాలస్, సూర్య మినీ థియేటర్ లలో ఆర్డీవో ఆర్. కృష్ణ నాయక్, డీఎస్పీ భవ్య కిషోర్, డీపీఆర్వో వై. బాలకృష్ణ, జిల్లా సహాయక అగ్ని మాపక అధికారి కె. శ్రీనివాస్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వి. రుక్కయ్య, అర్బన్ తహసిల్దార్ పి హెచ్ పాపారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ కె. అన్నవరం,తదితర అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు వివరాలు తెలియ చేస్తూ.. థియేటర్ లైసెన్స్, ఫైర్ లైసెన్స్, పొగ గుర్తింపు వ్యవస్థ (స్మోక్ డిటెక్షన్), పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, సినిమా టికెట్ల, పానీయాల ధరలు, తాగునీటి సదుపాయం తదితరాలను పరిశీలించినట్లు చెప్పారు. అగ్నిమాపక యంత్రాలు , థియేటర్ లో నిర్వహణ వ్యవస్థ , బేస్మెంట్ వైశాల్యం అందుకు అనుగుణంగా ఆటోమేటిక్ స్ప్రింక్లర్ సిస్టమ్, మాన్యువల్‌గా పనిచేసే ఎలక్ట్రిక్ ఫైర్ అలారం సిస్టమ్ , టెర్రస్ లెవల్ వాటర్ స్టోరేజ్ ట్యాంక్ సామర్థ్యం , టెర్రస్ స్థాయిలో నీరు తోడే ఎలక్ట్రికల్ పంపు సామర్థ్యం వంటి పలు అంశాలపై తనిఖీలు చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ వివరించారు. పానీయాలు, టికెట్లు నిర్దేశిత ధరల కంటే అధిక ధరకు అమ్ముతున్నట్లు గుర్తించామని చెప్పారు. ఓ థియేటర్ కాంప్లెక్స్ లో మహిళల మరుగుదొడ్లు స్వయంగా పరిశీలించి, ఏమాత్రం వెలుతురు లేదని, కనీసం లైట్లు ఏర్పాటు చెయ్యలేదని, గుహలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. లోపాలు గల థియేటర్ యజమాన్యాలకు నోటీసులు జారీ చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆహార, పానీయాల ధరలపై నియంత్రణ ఉండాలనీ, టికెట్ల ధర పెంపు పై ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మాత్రమే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. సినిమా హాళ్ల నిర్వహణ పకడ్బందీగా ఉండాలన్నారు. స్థానిక సాయి కృష్ణ థియేటర్ లో, అనంతరం రంభ ఊర్వశి మేనక, సూర్య పాలస్ థియేటర్ లలో తనిఖీ లు చేశామని, భవిష్యత్ లోనూ ఇదే తరహా తనిఖీ లు కొనసాగుతాయని చెప్పారు.







## మాత రమాబాయ్ అంబేద్కర్...

# కందు కూరికి నివాళులు


**కోనసీమ /పి.గన్నవరం మే27సూర్య న్యూస్:** మండలప్రజా పరిషత్ హాలు నందు అంబేద్కర్ సాహితి సమితి చైర్మన్ జర్నలిస్ట్ దళితసాహితి వేత్త డా, నేలపూడి రామకృష్ణ ఆధ్వర్యంలో మాత రమా బాయ్ అంబేద్కర్ 90వ వర్ధంతి సంఘసంకర్త మహిళా ఉద్దారకుడు కందు కూరి వీరేశ లింగం వర్ధంతి సభ ఘనంగా జరిగింది కార్యక్రమం లో మాత రమా బాయ్ అంబేద్కర్ కందు కూరి వీరేశ లింగం చిత్రపటము లకు గౌరవ యం డి వో శ్రీ కెవి ప్రసాద్ గారు దీపారాధన చేసి నారు మాత రమా బాయ్ అంబేద్కర్ తన భర్త అంబేద్కర్ ఉన్నత విదేశీ విద్య కు ఎంత గానో సహకరించినఆదర్శమహిళని సభ లో వక్త లు కొని యాడిన్నారు ఆంద్రా సంఘ సంకర్త కందు కూరి వీరేశ లింగం అనే అంశం పైన దళిత సాహితి వేత్త డా, నేలపూడి రామకృష్ణ ప్రధాన ప్రసంగము చేసి నారు టీచర్‌గా రచయితగా పత్రిక ఎడిటర్ గా హిత కారిణి సమాజస్థాపకుడి గా మహిళా ఉద్దార కుడిగా కందు కూరి సమాజ మునకు చేసిన సేవలను కొని యాడిన్నారు రావు బహ ద్దూర్ కందు కూరి చిత్ర పటమునకు డిప్యూటీ యండి వో జి ఉమా మహేశ్వ రావు మండపరి పాల న అధికారి వి ఎస్ వి శర్మ సర్పంచ్ గుడాల రామా రావు గ్రామ పెద్ద లు నల్లా పెద్ద కాపు వాకర్ క్లబ్ ప్రెసిడెంట్ సుబ్బారావు సంఘసేవకుడు కోరుకొండ జాన్ మండల పరిష త్ సిబ్బంది కె జయలిత ఆర్ రామకృష్ణ టి విజయలక్ష్మి పంచాయతి సెక్రటరీ యన్ వి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని మాత రమా బాయ్ అంబేద్కర్ కందు కూరి వీరేశ లింగం చిత్రపటము లకు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించినారు.



## చట్టాల సాలె గూడులో దళిత విద్యార్థిని...

# రేషన్ కార్డులో పేరు మార్పుకు ఏళ్లుగా పోరాటం

**ఎన్టీఆర్ బ్యూరో మే 27సూర్య న్యూస్:** చట్టాలు సాలె గూడు లాంటివి. బలవంతులకు వర్తించవు. బలహీనులను పట్టుకుంటే వదలవు. కేవలం రేషన్ కార్డులో పేరు బదిలీ కోసం ఓ దళిత విద్యార్థిని ఏళ్లుగా పోరాటం చేస్తోంది. అయినా ఫలితం దక్కడం లేదు. జిల్లా లోని కంచికచర్ల గ్రామం అంబేద్కర్ కాలనీకి చెందిన బడుగు రవి మరియు ప్రసన్న దంపతులు కూతురు . చిన్నతనంలోనే తమ కూతురిని వారి అన్నకి దత్తత ఇచ్చారు. కొన్ని కలహాల కారణంగా మరల తల్లిదండ్రుల వద్దకే రావడం జరిగింది నాటినుండి నేటి వరకు మనస్విని వారి రేషన్ కార్డులో చేరడం అనేది కత్తి మీద సామయింది. ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ సమస్యకు పరిష్కారం మాత్రం చూపలేకపోతున్నారు. గత ప్రభుత్వంలో సంప్రదించగా ఎటువంటి పరిష్కారం చూపలేకపోయినారు తద్వారా మెరిట్ విద్యార్థిని అయిన కుమారి మనస్విని తన యొక్క బీటెక్ విద్యను ఫీజు కట్టలేక స్కాలర్షిప్ రాక మధ్యలోనే ఆపివేయడం జరిగింది అప్పటినుండి దాదాపు రెండు సంవత్సరాలు కూలి పనులకు వెళ్తూ కుటుంబానికి అండగా నిలవడం జరిగింది. ఇప్పుడు వచ్చిన కొత్త ప్రభుత్వం అయినా స్పందించి పరిష్కారం చూపిస్తారని ఆశిస్తే వారి ఆశలు అడియాశలు అయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికర0లోకి వచ్చినప్పటినుండి స్థానిక సచివాలయం, రెవెన్యూ, జిల్లా కలెక్టర్ ను పలుమార్లు సంప్రదించినప్పటికీ వారు తీసుకున్న చర్యలు శూన్యం. బాధితులను బంతాట ఆడుకుంటూ కంచికచర్ల నందిగామ విజయవాడ అంటూ తిప్పుతున్నారు. మనస్విని తల్లిదండ్రులు ఇద్దరు కూడా పింఛన్ ఆధారంతో కుటుంబాన్ని వెల్లబుస్తున్నారు. తండ్రిఅందుడు తల్లి పెరాలసిస్ మరియు హృదయ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు అయినప్పటికీ తమ కూతురి బంగారు భవిష్యత్తు కోసం రేషన్ కార్డులో ఎక్కించడానికి అధికారులు సంప్రదించగా స్థానిక సచివాలయం మండల రెవెన్యూ అధికారులు కేవలం డెత్ అయిన వారికి మాత్రమే తీసివేసి ఆప్షన్ ఉందని లేదా పెళ్లయిన వారికి మాత్రమే డిలీట్ చేసి యాడ్ చేసే ఆప్షన్ ఉందని తిప్పుతున్నారు ఈ సమస్య ద్వారా తమ కూతురు బంగారు భవిష్యత్తు చదువు ఆగిపోయిందని చాలా ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలి ఎంపీటీసీ ఉదయ్ కిరణ్ డిమాండ్ చేస్తున్నారు. పేరుకే ప్రజా సమస్యల పరిష్కార వేదికని కానీ పరిష్కార మార్గాలు మాత్రం శూన్యమనిఈ సమస్యకు అధికారులు పరిష్కార మార్గం చూపకపోతే 48 గంటల తర్వాత బాధితులతో కలిసి కంచికచర్ల మండల రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం ప్రజాస్వామ్య బద్ధంగా చేపడతామని తెలియజేశారు.



## ఎర్రమరెడ్డి పాలెం చెరువు...

# అక్రమనను అడ్డుకుంటాం

**రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల చెరువుకు కంచ**

**చెరువు అక్రమ దారులతో రెవెన్యూఅధికారులు లాలూచీ**

**చిన్న గొట్టిగల్ మే 27 సూర్య న్యూస్** తిరుపతి జిల్లా రేణిగుంట మండలం తోక వాకం పంచాయితీకి చెందిన ఎర్రమరెడ్డిపాలెం చెరువు రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎర్రమరెడ్డి పాలెం చెరువుకు అక్రమించి కంచి వేయడం రెవెన్యూ అధికారులు లాలూచీ పడడంతోనే అక్రమ దారులు మండలంలో చెరువులు ,వాగులు ఆక్రమించుకుంటున్న కూడా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తు న్నారని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి హేమలత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎర్రమరెడ్డి చెరువు సర్వే దాకా నెంబర్లు 141 లో సుమారుగా 55 ఎకరాలు ఉండగా అందులో అక్రమ దారులు 10 ఎకరాల 50 సెంట్లు మునగడ చెరువు స్థలం ఆక్రమించి ఫినిషింగ్ వేయడం రెవెన్యూ అధికారుల చెరువు అక్రమ దారులతో లాలూచీ పడినట్లు ఆమె తెలియజేశారు. అంతేకాకుండా గ్రామ రైతులు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసినా కూడా రెవెన్యూ అధికారులు ఇరిగేసిన అధికారులు స్పందించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలు కూడా స్పందించని రెవెన్యూ అధికారులు ఇరిగేసిన అధికారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కన్వీనర్ కోమ్ రెడ్డి హరినాథ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# ముక్కంటి సేవలో ఎంఎం కీరవాణి

**శ్రీకాళహస్తి మే27సూర్య న్యూస్:** జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళ హస్తీ శ్వరస్వామిని మంగళవారం ప్రముఖ సినీ సంగీత దర్శకులు ఎంఎం కీరవాణి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు ఈయనకు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇఛ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# శివయ్య సేవలో సినీ నిర్మాత దిల్ రాజు

**శ్రీకాళహస్తి మే27 సూర్య న్యూస్:** శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరమేశ్వరుని మంగళవారం ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



## దేవీపట్నంలో సారా బట్టీలపై

# పోలీసులు దాడులు

**600 లీటర్ల బెల్లపూట ధ్వంసం ఎస్సై షరీఫ్**

**తూర్పు గోదావరి/ దేవీపట్నంమే 26 సూర్య న్యూస్:** దేవీపట్నం మండల పరిధిలో ఉన్న సారా బట్టీలపై పోలీసులు మంగళవారం విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 600 లీటర్ల పులిసిన బెల్లపూటను గుర్తించి ధ్వంసం చేశారు. దీనితో అక్రమ సారా ఉత్పత్తిదారుల మధ్య భయాందోళనలు మొదలయ్యాయి. పోలీస్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్సై షరీఫ్ మాట్లాడుతూ, మండలంలో సారా విక్రయాలు, తయారీపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాలను సహించబోమని స్పష్టం చేశారు. సారా తయారీ, అమ్మకాలపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచనున్నామని, పోలీసులకు సహకరించాలని ఎస్సై షరీఫ్ కోరారు. ఈ కార్యక్రమంలో కేసిన సిబ్బంది పాల్గొన్నారు.





## మావోయిస్టు నాయకుల మృతదేహాలను....

# వారి కుటుంబాలకు అప్పగించక పోవడం దుర్మార్గం

**ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**

**జగ్గంపేట మే 27సూర్య న్యూస్:** ఆపరేషన్ కగార్ పేరుతో రాజ్యం చే హత్య గావింపబడిన మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావు తో సహా 27 మంది మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు తీవ్రంగా ఖండించారు. ప్రజా ఉద్యమ నాయకుల మృతదేహాలను వారి కుటుంబాలకు ఇవ్వకపోవడాన్ని ఖండిస్తూ, సుప్రీంకోర్టు స్వతంత్ర న్యాయ కమిషన్ చేత విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట శివారు రంగవల్లి నగర్ లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మావోయిస్టు కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు తో సహా రాజ్యం చేత హత్యగావింపబడ్డ అమరులందరికీ రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 1975 జూన్ లో ఎమర్జెన్సీ విధించిన ఇందిరా గాంధీని నేటికీ విమర్శిస్తున్న బిజెపి దేశంలో ఎలాంటి అంతరంగ కల్లోలాంశాన్ని ప్రకటించకుండా యుద్ధాన్ని ప్రకటించి, కొనసాగించడం, అది శాంతి చర్చలను కోరుతున్న వారిని కాల్చి చంపుతామని ప్రకటించడం ఏరకంగా రాజ్యాంగ పాలనో ప్రజలు గమనించాలన్నారు. అందుకే ఆపరేషన్ కగారును బాసరత్తుగా నిలిపివేసి మావోయిస్టులతో చర్చలకు సిద్ధపడాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కామ్రేడ్ నంబాల కేశవరావు సహా 27 మంది హత్యలను సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బాధ్యులపై 302 సెక్షన్ కింద కేసు నమోదు చేసి, వీడియో రికార్డింగ్ ద్వారా బంధుమిత్రుల సమక్షంలో పోస్ట్ మార్టం జరపాలని, మృతదేహాలను కుటుంబ సభ్యులకు అందజేయాలని డిమాండ్ చేశారు. మృతదేహాలు ఇవ్వాలని కోర్టుకెళ్లే దుస్థితి నేడు దాపురించిందని విమర్శించారు. 2024 జనవరిలో ఆపరేషన్ కగారి మొదలైనప్పటినుండి నంబాల కేశవరావు హత్య వరకు జరిగిన సంఘటనన్నిటిపై సుప్రీంకోర్టు నియమించిన స్వతంత్ర కమిషన్ ద్వారా విచారణ జరిపించాలని కోరారు. మధ్య భారతంలో అమలవుతున్న రాజ్యం చుట్టివేత, అణిచివేత చర్యలు అన్నిటిపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేసి శాంతి చర్చల కమిటీ సభ్యుల మధ్యవర్తిత్వంలో కేంద్రం వెంటనే శాంతి చర్చలకు ముందుకు రావాలని, గడచిన 16 సంవత్సరాలుగా సతీష్ గడ్ రాష్ట్రంలోని అడవి బొగ్గు ఇతర ఖనిజ సంపదలపై జరిగిన వ్యాపార ఒప్పందాలు అన్నిటిని ప్రభుత్వం బహిరంగపరచాలన్నారు. పెహల్గంలో టూరిస్టులను చంపిన టెర్రరిస్టుల కు సహకరిస్తున్నారని పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎందుకు ముగించారో అర్థం కాని పరిస్థితి అన్నారు. పరాయి దేశం తో శాంతి చర్చలు జరిపి, ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో చర్చలు జరుపకపోవడం, మారణ హోమం సృష్టించడం శోచనీయమన్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత నంబాల కేశవరావుని చంపేసాం మావోయిస్టు పార్టీ అంతమైపోయింది, మేము గెలిచాము అంటూ దెబ్బలు తరుచుకుంటున్న నరేంద్ర మోడీ అమిత్ షా ఎవరు గెలిచారో మృతదేహాలను కుటుంబీకులకు అప్పగించకపోవడం బట్టి చూస్తే ఎవరు గెలిచారో ఎవరు ఓడారో తెలుస్తది అన్నారు. ప్రజలు గమనించాలని దోపిడీ పాలనకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్టియు ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచే అంజిబాబు, పిడిఎస్యు ( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్ ,ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, దేశెట్టి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

